


బుధవారం 27 మే 2026 పేజీలు : 8

# ఇచ్చోడ మార్కెట్ యార్డ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



ఇచ్చోడ , మే 26 (ప్రజా జ్యో తి )

పంట కొనుగోళ్లతో పాటు గో దాంలకు తరలించే రవాణా ప్ర కియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికా రులను ఆదేశించారు. మంగళ వారం ఇచ్చోడ మండల కేం ద్రం లోని వ్యవసాయ మార్కె ట్ కమిటీ యార్డ్‌ను ఆయన ఆకస్మికంగా సందర్శించి, క్షేత్ర స్థాయిలో విస్తృతంగా పరిశీ లించారు. ఈ సందర్భంగా మార్కెట్‌కు వస్తున్న పంట దిగుబడులు, ప్రస్తుత కొను గోలు ప్రక్రియ, రైతులకు అం దుతున్న సేవలపై ఆయన అ క్కడి అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. యార్డ్‌లో జరుగుతున్న వివిధ పనుల పురోగతిని స్వయంగా అడిగి తెలుసుకున్న కలెక్టర్, కొనుగోలు కేంద్రాల నిర్వహ ణ పై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా మాట్లాడుతూ, మార్కెట్ యార్డ్‌కు పంటను తీసుకువ చ్చే రైతులకు తాగునీరు, నీడ వంటి కనీస మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి లోపాలు ఉండకూడదని అధికారులను ఆదేశించారు. పంట కొనుగో లు ప్రక్రియ పారదర్శకంగా సా గాలని, తూకాల్లో ఎలాంటి వ్యత్యాసాలు రాకుండా చూ సుకోవాలని స్పష్టం చేశారు. కొనుగోలు చేసిన పంటను స కాలంలో గిడ్డంగులకు తరలిం చేలా రవాణా చర్యలు వేగవం తం చేయాలని, రైతులకు చె ల్లింపులు త్వరితగతిన జరిగే లా చూడాలని సంబంధిత సి బ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీ లో మండల ప్రత్యేక అ ధికారి రామారావు తహసీల్దా ర్ ఇమ్రాన్, పాక్స్ చైర్మన్ ఏ శ్రీ కాంత్ రెడ్డి, సర్పంచ్ జె జాకు స్థానిక మార్కెట్, రెవెన్యూ అ ధికారులు, రైతులు, తదితరు లు పాల్గొన్నారు.

# ఎప్పటిలాగే ఈసారి కూడా ఘనంగా తెలంగాణ ఫార్మేషన్ డే సెలబ్రేషన్స్ నిర్వహించాలి



మంచిర్యాల శ్రీరాంపూర్ ఏరియాలో ఎప్పటిలాగే ఈసారి కూడా "తెలంగాణ ఫార్మేషన్ డే సెలబ్రేషన్స్" ను ఘనంగా నిర్వహించాలని శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు--2026 నిర్వహణ పై శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని విభాగాల అధిపతులు, ఉన్నతాధికారులతో మంగళవారం జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రత్యేక సన్నాహక సమీక్షా సమావేశంను నిర్వహించారు. దశాబ్దాల స్వరాష్ట్ర పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన జూన్ 2న అధికారికంగా రాష్ట్ర అవతరణ వేడుకలను తెలంగాణ ప్రభుత్వం



# మంచిర్యాలలో కురిసిన వర్షం.. ప్రజలకు ఉపశమనం

మంచిర్యాల పట్టణంతో పాటు నస్పూర్, శ్రీరాంపూర్, పాత మంచిర్యాల తదితర ప్రాంతాల్లో మంగ ళవారం సాయంత్రం ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రతతో ఉక్క పోతకు గురైన ప్రజలకు ఈ వర్షం కొంత ఉపశమనం కలిగించింది. సాయంత్రం 3 గంటల ప్రాంతంలో చిరుజల్లులతో ప్రారంభమైన వర్షం అనంతరం మోస్తరు స్థాయిలో కురిసింది. వర్షపు నీరు పలు కాలనీలు, మార్కెట్ ప్రాంతాల్లో రహదారులపై పారడంతో కొంతసేపు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే గత కొన్ని రోజులుగా పెరుగుతున్న ఎండలు, వేడిగాలులతో ఇబ్బంది పడుతున్న ప్రజలు వర్షంతో చల్లని వాతావరణాన్ని ఆస్వాదించారు. తెలంగాణలోని ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, యాదాద్రి భువనగిరి, నల్గొండ జిల్లాల్లో రాబోయే గంటల వ్యవధిలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ముందుగానే హెచ్చరించింది.

# బీసీ నాయకులను అవమానించడం తగదు

## మంత్రి వాకిటి శ్రీహరిపై జరిగిన ఘటనను ఖండిస్తున్నాం

## బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి నరెడ్ల శ్రీనివాస్



**మంచిర్యాల, 26, మే (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో బీసీ నాయకులపై జరుగుతున్న అవమానకర వైఖరిని ఇకపై సహించ బోమని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ హెచ్చరించారు. రాష్ట్ర మంత్రివర్గంలో ఉన్న బీసీ నాయకుడు, మంత్రి వాకిటి శ్రీహరిపై సహచర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రదర్శించిన అహంకార పూరిత ధోరణిని తీవ్రంగా ఖండిస్తున్నామని మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో అన్నారు. రాష్ట్రంలో అగ్రవర్ణాల ఆధిపత్య ధోరణి ఇంకా కొనసాగుతూనే ఉందనడానికి తాజా పరిణామాలే నిదర్శనమని అన్నారు. బీసీల అభ్యున్నతి కోసం పని చేస్తున్నామని చెప్పుకుం టున్న కాంగ్రెస్ పార్టీలోనే బీసీ నాయకులకు అడుగడుగునా అవమానాలు జరుగుతున్నా యని విమర్శించారు. పేరుకే బీసీ మంత్రులు ఉన్నప్పటికీ, ప్రభుత్వ వ్యవస్థలో ఆధిపత్య కులాల ప్రాబల్యమే కొనసాగుతోందని ప్రజలకు స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో 50 శాతానికి పైగా జనాభా కలిగిన బీసీ వర్గాలకు ఇప్పటికీ సరైన గౌరవం, రాజకీయ ప్రాధాన్యం దక్కకపోవడం బాధాకరమని అన్నారు. ఈ ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. అదేవిధంగా పీసీసీ అధ్యక్షుడు వెంటనే స్పందించి, బీసీ నాయకుడిని అవమానించిన మంత్రిపై క్రమశిక్షణ చర్యలు తీసు కోవాలని కోరారు. బీసీలను అంతర్గతంగా అవమానిస్తూ అణగదొక్కే రాజకీయ ధోరణులను ఇకపై సహించబోమని హెచ్చరించిన నరెడ్ల శ్రీనివాస్, రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాలను ఏకం చేసి బీసీల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ఉద్యమాత్మక కార్యాచరణ చేపడతామని తెలిపారు. అవసరమైతే కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా తగిన గుణపాఠం చెబుతామని స్పష్టం చేశారు.

# మంచిర్యాలలో కురిసిన వర్షం.. ప్రజలకు ఉపశమనం





**మంచిర్యాల, 26,మే (ప్రజా జ్యోతి):** మంచిర్యాల పట్టణంతో పాటు నస్పూర్, శ్రీరాంపూర్, పాత మంచిర్యాల తదితర ప్రాంతాల్లో మంగళవారం సాయంత్రం ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రతతో ఉక్కపోతకు గురైన ప్రజలకు ఈ వర్షం కొంత ఉపశమనం కలిగించింది. సాయంత్రం 3 గంటల ప్రాంతంలో చిరుజల్లులతో ప్రారంభమైన వర్షం అనంతరం మోస్తరు స్థాయిలో కురిసింది. వర్షపు నీరు పలు కాలనీలు, మార్కెట్ ప్రాంతాల్లో రహదారులపై పారడంతో కొంతసేపు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే గత కొన్ని రోజులుగా పెరుగుతున్న ఎండలు, వేడిగాలులతో ఇబ్బంది పడుతున్న ప్రజలు వర్షంతో చల్లని వాతావరణాన్ని ఆస్వాదించారు. తెలంగాణలోని ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, యాదాద్రి భువనగిరి, నల్గొండ జిల్లాల్లో రాబోయే గంటల వ్యవధిలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ముందుగానే హెచ్చరించింది. ఆ అంచనాలకు అనుగుణంగా మంచిర్యాల జిల్లాలో వర్షం కురవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఇదిలా ఉండగా జిల్లాలో అప్రకటిత విద్యుత్ కోతలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఒకవైపు మండుతున్న వేసవి ఎండలు, మరోవైపు తరచూ విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నట్లు వాపోతున్నారు. పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా పగలు, రాత్రి తేడా లేకుండా విద్యుత్ కోతలు విధిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. వర్షం కురిసిన సమయంలో కూడా విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిరు వ్యాపారులు విద్యుత్ శాఖ తీరుపై మండిపడుతున్నారు. ఎండ వేడి, ఉక్కపోత మధ్య కరెంటు లేక ఇబ్బందులు పడుతుండగా, వర్షం సమయంలోనూ విద్యుత్ తీసివేయడంతో పరిస్థితి మరింత దారుణంగా మారిందని తెలిపారు. మంగళవారం సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు జిల్లాలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. రైతులు కూడా ఈ వర్షాలపై ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**11వ డివిజన్ కార్పొరేటర్ సుధమల్ల హరికృష్ణ**



**మంచిర్యాల, 26,మే (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల పట్టణ ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం 11వ డివిజన్‌లో 240 మంది డ్వాక్రా గ్రూప్ మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమంను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 11వ డివిజన్ కార్పొరేటర్ సుధమల్ల హరికృష్ణ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళా సోదరీమణులను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంతో పాటు డ్వాక్రా గ్రూపుల ద్వారా బట్టలు, పంపిణీ పథకాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోంద న్నారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమం లో డ్వాక్రా గ్రూప్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వి.ఓ.ఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**టీఆర్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాంటెంకి**



**మంచిర్యాల, 26, మే (ప్రజా జ్యోతి):** గత 8 రోజులుగా వి.ఓ.ఏలు నిరవధిక సమ్మె నిర్వహిస్తు న్నప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం బాధాకరమని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాంటెంకి అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, మహిళా సాధికారత కోసం వి.ఓ.ఏలు నిరంతరం కృషి చేస్తున్నప్పటికీ వారికి సరైన వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలిపారు. ప్రస్తుతం వారికి రూ.6 వేల వేతనం మాత్రమే ఐదు నెలలకొకసారి చెల్లిస్తున్నారని, ప్రతి పనికి వి.ఓ.ఏలతో గొడ్డు చాకిరీ చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వి.ఓ.ఏలకు కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, హెచ్ఆర్ పాలసీ వర్తింపజేయాలని, 20 లక్షల సాధారణ భీమా కల్పించాలని, 58 జీవోను సవరించాలని, ఆన్‌లైన్ పనుల కోసం ట్యాబ్ సౌకర్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వి.ఓ.ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్పీ నాయకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్ జిల్లాలో ఘోరం

ఎద్దును కిరాతకంగా వధించి మాంసం తరలింపు: రైతు ఆవేదన



ఆసిఫాబాద్ మే 26 ప్రజా జ్యోతి ఆసిఫాబాద్ జిల్లాలోని ఈదులవాడ గ్రామపంచాయతీ పరిధిలోని కొమ్ముగూడ గ్రామ సమీపంలో అర్ధరాత్రి దారుణం చోటుచేసుకుంది. రైతు కుడికాల సత్తయ్యకు చెందిన ఎద్దును గుర్తుతెలియని వ్యక్తులు అతి కిరాతకంగా కోసి మాంసాన్ని తరలించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆదివారం ఉదయం గడ్డిలో ఎద్దు కళేబరం, చర్మం పడి ఉండటాన్ని గమనించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామా నిర్వహించి కేసు నమోదు చేశారు. ఒకవైపు జిల్లా పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినప్పటికీ ఇలా రాత్రికి రాత్రే ఎద్దును చంపి మాంసాన్ని అక్రమంగా తరలించడం జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పశువులను అక్రమంగా వధించడం చట్టరీత్యా నేరమని, నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. బాధిత రైతు సత్తయ్య కన్నీటిపర్యంతమయ్యారు. వ్యవసాయ పనులకు ఆధారమైన ఎద్దును పోగొట్టుకుని తీవ్రంగా నష్టపోయానని ఆవేదన వ్యక్తం చేశారు.

## పెన్షనర్ల సమస్య పరిష్కారానికి అధికారుల కృషి అభినందనీయం

జీవన్ ప్రమాణ్ పోర్టల్‌లో సీఎంపీఎఫ్ఓ సేవలు పునరుద్ధరణపై ఆళవందార్ వేణుమాధవ్ హర్షం



మంచిర్యాల, మే 26 (ప్రజా జ్యోతి):జీవన్ ప్రమాణ్ పోర్టల్ లో కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (సీఎంపీఎఫ్ఓ) సేవలు పునరుద్ధరించబడటంతో దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు గని పెన్షనర్లకు పెద్ద ఊరట లభించిందని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్ మంగళవారం తెలిపారు. పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన అనంతరం త్వరితగతిన స్పందించి సేవలను పునరుద్ధరించడం అభినందనీయమన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు గని పెన్షనర్లు ప్రతి సంవత్సరం తమ జీవన ధృవీకరణ పత్రాలను "జీవన్ ప్రమాణ్" యాప్ ద్వారా మొబైల్ ఫోన్లు లేదా మీ సేవా కేంద్రాల ద్వారా సమర్పిస్తూ వస్తున్నారు. అయితే ఇటీవల సాంకేతిక సమస్యల కారణంగా జీవన్ ప్రమాణ్ పోర్టల్‌లో సీఎంపీఎఫ్ఓ సేవలు కనిపించక పోవడంతో పలువురు పెన్షనర్లు ఆన్‌లైన్‌లో లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించలేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ సమస్యను బొగ్గు శాఖ మంత్రిత్వ శాఖతో పాటు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, ప్రస్తుతం సీఎంపీఎఫ్ఓ సేవలు మళ్లీ జీవన్ ప్రమాణ్ పోర్టల్‌లో అందుబాటులోకి వచ్చినట్లు సమాచారం అందిందన్నారు. దీంతో ఇకపై పెన్షనర్లు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జీవన్ ప్రమాణ్ యాప్ ద్వారా తమ లైఫ్ సర్టిఫికెట్లను సమర్పించు కోవచ్చని వేణుమాధవ్ స్పష్టం చేశారు.ప్రత్యేకంగా నవంబర్-2026లో పెన్షనర్లు ఈ సదుపాయాన్ని వినియోగించు కోవచ్చని తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి సహకరించిన సీఎంపీఎఫ్ఓ అధికారులకు పెన్షనర్ల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆళవందార్ వేణుమాధవ్ అన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ జాడి బాపూరావుకు ఘన నివాళులు



కొమురం భీం జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ మే 26 కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం బంబారా గ్రామానికి చెందిన రెబ్బెన పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ జాడి బాపూరావు (1993 పోలీస్ బ్యాచ్) సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషాద ఘటనతో జిల్లా పోలీస్ శాఖలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. మంగళవారం బాపూరావు స్వగ్రామమైన బంబారాలో నిర్వహించిన అంతిమయాత్రకు జిల్లా ఎస్పీ నితికా పంత్ హాజరై, వారి భౌతిక కాయానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం బాపూరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్పీ భావోద్వేగానికి లోనై ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అంత్యక్రియల నిమిత్తం తక్షణ సహాయంగా రూ.30 వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసిన బాపూరావు మరణం పోలీస్ శాఖకు తీరని లోటని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) చిత్తరంజన్, ఆసిఫాబాద్ డిఎస్పీ అశోక్, జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షులు విజయ శంకర్, ఇన్స్పెక్టర్లు వేణుగోపాల్, శ్రీనివాస్, వామన మూర్తి, సంజయ్, సబ్ ఇన్స్పెక్టర్లు వెంకటకృష్ణ, మహేందర్, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నియంత్రణ, శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి

**తాళ్ల గురిజాల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా**





మంచిర్యాల, 26,మే ( ప్రజా జ్యోతి ): ప్రజలకు ప్రశాంత వాతావరణం కల్పించడంతో పాటు పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరితో గౌరవంగా వ్యవహరించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోని తాళ్ల గురిజాల పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీలలో భాగంగా మంగళవారం పరిశీలించారు.పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న సీపీకి అధికారులు మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బంది నుంచి పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్, పోలీస్ సిబ్బంది పనితీరును పరిశీలించిన సీపీ, స్టేషన్ నిర్వహణకు సంబంధించిన రికార్డులు, రౌడీషీటర్లు, అనుమానితుల వివరాలు, పెండింగ్ కేసుల రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు.అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో గంజాయి నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు మెరుగైన సేవల అందింపుపై అధికారులతో చర్చించారు. పాత కేసులన్నింటినీ సమీక్షించి, ముఖ్యంగా హత్య కేసుల దర్యాప్తును పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం గంజాయి నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను అర్థం చేసుకుని వెంటనే స్పందించాలని అధికారులకు సూచించారు. విధి సమయంలో అధికారులు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్‌లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.జీరో ఎఫ్ఐఆర్‌తో పాటు "ఆన్ ది స్పాట్ ఎఫ్ఐఆర్" విధానాన్ని అమలు చేస్తున్నామని సీపీ తెలిపారు. కొన్ని రకాల నేరాల్లో బాధితులు పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా సంఘటన స్థలానికే వెళ్లి ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం 80 నుంచి 90 శాతం కేసుల్లో ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు.ఏదైనా ఘటన జరిగిన వెంటనే ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని, వెంటనే స్పందించి బాధితులకు సేవలు అందిస్తామని తెలిపారు. హైవే ప్రాంతాలు, అభివృద్ధి చెందుతున్న బస్తీల పరిధిలో ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. భూవివాదాల్లో పోలీసుల జోక్యం లేకుండా చట్టపరమైన విధానంలో వ్యవహరించాలని సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ, క్రమశిక్షణ, పరిశుభ్రత, నేర కేసుల దర్యాప్తులో సిబ్బంది పనితీరు సంతృప్తికరంగా ఉందని సీపీ అభినందించారు.ఈ తనిఖీల్లో మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, బెల్లంపల్లి రూరల్ సీఐ హనుక్, తాళ్ల గురిజాల ఎస్ఐ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈదురు గాలులతో కూడిన వర్షం

**నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు-విరిగిపడ్డ చెట్లు**



**జన్నారం,మే26(ప్రజాజ్యోతి)** జన్నారం మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం మధ్యాహ్నం ఈదురుగాలతో కూడిన వర్షం కురవడం వలన భారీ వృక్షాలు రహదారులపై నేలకొరిగాయి. దీంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అంతేకాకుండా విద్యుత్ స్తంభాలు కిందపడి,వైర్లు తెగిపోవడంతో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడింది.పలు గ్రామాల్లో ఇంటిపై కప్పులు ఎగిరిపోయాయి. మండల కేంద్రంలో మంగళవారం వారసంత కావడం, ఒక్కసారిగా భారీగా ఈదురు గాలులు,వర్షం పడడంతో వివిధ గ్రామాల నుండి వచ్చిన వ్యాపారస్తులు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగాయి.కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన చెందారు.ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఒకవైపు ప్రభుత్వం త్వరగా కొనుగోలు చేయకపోవడంతో బాధపడుతున్న రైతులకు, ఒక్కసారిగా కురిసిన వర్షానికి ధాన్యం తడిసిపోవడంతో నిరాశకు గురయ్యారు.

## ప్రశ్నించిన డ్రైవర్ పై సస్పెన్షన్ అప్రజాస్వామికం

**- ఆసంపెల్లి సంపత్ కుమార్**



**జైపూర్ మే 26** :చెన్నూరు ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌ను విధుల నుంచి సస్పెండ్ చేయడం అప్రజాస్వామికమని ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని కోటపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఆసంపెల్లి సంపత్ కుమార్ తీవ్రంగా విమర్శించారు. ప్రజాపాలన పేరుతో సీఎం ప్రభుత్వం ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు.ప్రజల సమస్యలను తెలుసుకొని వాటికి పరిష్కారం చూపాల్సిన ప్రభుత్వం, తమ వైఫల్యాలను ప్రశ్నించిన వారిపైనే చర్యలు తీసుకోవడం దురదృష్టకరమని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు వడ్లు, మక్కలు కొనుగోలు కేంద్రాల వద్ద రోజుల తరబడి పడిగాపులు కాస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అకాల వర్షాలతో రైతులు నష్టపోయినా సరైన మద్దతు అందించడం లేదని విమర్శించారు.ప్రజా సమస్యలపై స్పందించాల్సిన ప్రభుత్వం, వాటిని ప్రస్తావించిన ఉద్యోగులపై కేసులు పెట్టడం, సస్పెన్షన్‌లు విధించడం ప్రజాస్వామ్యాన్ని అవమానపరచడమేనని పేర్కొన్నారు. ప్రశ్నించే గొంతులను అణిచివేసే ప్రయత్నం చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైన ప్రభుత్వం ఇప్పుడు ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇలాంటి చర్యలకు దిగుతోందని ఆరోపించారు.ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌పై తీసుకున్న సస్పెన్షన్ చర్యను వెంటనే ఎత్తివేసి తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు, ప్రజలు తమ సమస్యలు చెప్పుకునే హక్కు కలిగి ఉన్నారని, దానిని అణచివేయడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు.లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత చంద్రశేఖర రావు నాయకత్వంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టి ప్రభుత్వంపై న్యాయపోరాటం చేస్తామని ఆసంపెల్లి సంపత్ కుమార్ హెచ్చరించారు.

## మహిళలు స్వయంశక్తితో ఎదగాలి

**మగ్గం వర్క్ శిక్షణ శిబిరాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ చంద్రయ్య**



**దండేపల్లి, మే 26 ప్రజాజ్యోతి :**మహిళలు ప్రభుత్వం కల్పిస్తున్న శిక్షణ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో మహిళలకు నిర్వహిస్తున్న మగ్గం వర్క్ శిక్షణ శిబిరాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు.శిక్షణ పొందుతున్న మహిళలతో ముచ్చటించిన ఆయన, వారు రూపొందిస్తున్న డిజైన్లను పరిశీలించి నైపుణ్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు కేవలం గృహిణులుగానే కాకుండా, మగ్గం వర్క్ వంటి వృత్తి నైపుణ్యాలను నేర్చుకుని స్వయం ఉపాధి పొందాలన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారు యూనిట్లు స్థాపించుకోవడానికి బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం కల్పించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రోహిత్ దేశ్‌పాండే, ఎంపీడీవో ప్రసాద్, పలు బ్యాంకుల మేనేజర్లు, మండల స్థాయి అధికారులు ఉన్నారు.

## రైతులు అపోహలు, వదంతులు నమ్మవద్దు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 26, మే (ప్రజా జ్యోతి):**వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో రాజకీయ ప్రేరేపిత వ్యక్తులు చేస్తున్న అసత్య ఆరోపణలతో కలిగే అపోహలు, వదంతులను రైతులు నమ్మవద్దని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లా అధికార యంత్రాంగం అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తోందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతున్నదని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో లారీల కొరత లేదా కొనుగోళ్లు పూర్తిగా నిలిచిపోయిన పరిస్థితి లేదని స్పష్టం చేశారు. అవసరానికి అనుగుణంగా లారీలు, హమాలీలు, గోనె సంచులు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు.ప్రతి సంవత్సరం జిల్లాలో దాదాపు 1 లక్ష 50 వేల నుండి 1 లక్ష 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుండగా, ఈ సంవత్సరం ఇప్పటివరకు 1 లక్ష 5 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు వివరించారు. మిగిలిన ధాన్యం కొనుగోలు, రవాణా ప్రక్రియను మరో 10 నుండి 12 రోజులలో పూర్తి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామన్నారు. గతంతో పోలిస్తే ఈసారి కొనుగోలు, రవాణా ప్రక్రియ మరింత వేగంగా కొనసాగుతోందని తెలిపారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ, పౌరసరఫరాలు ఎస్‌డబ్ల్యూసీ శాఖల అధికారులు నిరంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. రైతుల సంక్షేమానికి జిల్లా అధికార యంత్రాంగం కట్టుబడి ఉందని, రాజకీయ ప్రయోజనాల కోసం జరుగుతున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని రైతులను కోరారు.

## పిసిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**జన్నారం,మే26(ప్రజాజ్యోతి)** జన్నారం మండల కేంద్రంలో ప్రతి మంగళవారం జరిగే వారసంతలో పిసిఆర్( పూర్ణచంద్రరావు) ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మజ్జిగ పంపిణీ నేటితో ఎనిమిది వారాలకు చేరుకుంది. వారసంతకువచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రతి మంగళవారం మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు పిసిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముదుగు ప్రవీణ్ కుమార్ తెలిపారు. వేసవికాలం ముగిసేవరకు మజ్జిగను వారసంతకు వచ్చే ప్రజలకు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిలువేరి నరసయ్య, గోపి సత్యనారాయణ, నోముల రాజకుమార్, దేవయ్య, చకినాల భూమేష్, రాజేష్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

## ఎస్ఆర్పి ఓసీపీ లో షిఫ్ట్ సమయాలు మార్చాలి

**మేనేజర్‌కు వినతిపత్రం అందజేసిన ఏఐటీయూసీ నాయకులు**



**మంచిర్యాల,26, మే (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పి ఓసీపీ లో తీవ్ర వేసవి ఉష్ణోగ్రతల దృష్ట్యా కార్మికుల షిఫ్ట్ సమయాల్లో మార్పులు చేయాలని కోరుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు మంగళవారం మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు.సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్ సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్యలు మాట్లాడుతూ, ప్రస్తుతం కొనసాగుతున్న తీవ్రమైన ఎండల కారణంగా ఓపెన్ కాస్ట్ గనుల్లో పనిచేస్తున్న కార్మికులు విధి నిర్వహణ సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు కార్మికుల ఆరోగ్యం, భద్రతపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.కార్మికుల సంక్షేమం దృష్ట్యా అత్యధిక వేడి సమయంలో పనులు నిర్వహించకుండా షిఫ్ట్ సమయాల్లో మార్పులు చేయాలని, ప్రతి పని ప్రదేశంలో చల్లని తాగునీటి సదుపాయం కల్పించాలని, మజ్జిగ ప్యాకెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని డిమాండ్ చేశారు. విధుల సమయంలో కార్మికులకు తగిన విశ్రాంతి విరామాలు ఇవ్వడంతో పాటు అవసర మైన చోట్ల షెడ్లు, విశ్రాంతి ఆశ్రయాలు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ ప్రధాన కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, బ్రాంచ్ కోశాధికారి నాగభూషణం, అధికార ప్రతినిధి గండి సతీష్, సహాయ కార్యదర్శి నల్లపు సత్తయ్య, నాయకులు వెంకటరెడ్డి, పెద్దయ్య, మల్లెత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


# సింగరేణి బెల్లంపల్లి ఏరియా జీఎం విజయ భాస్కర్ రెడ్డికి ఘన సన్మానం



మంచిర్యాల, 26, మే (ప్రజా జ్యోతి):సింగరేణి బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. విజయ భాస్కర్ రెడ్డి పదవీ విరమణ సందర్భంగా ఐఎన్‌టీయూసీ నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. పూల బొకేలు, జ్ఞాపికలు అందించి శాలువాతో సత్కరించి ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐఎన్‌టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు, బెల్లంపల్లి ఏరియా బ్రాంచ్ ఉపాధ్యక్షులు మారం శ్రీనివాస్ లు మాట్లాడుతూ, సింగరేణి సంస్థ అభివృద్ధి, కార్మికుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన అధికారుల్లో విజయ భాస్కర్ రెడ్డి ముందుంటారన్నారు. బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను విజయ వంతంగా సాధించడంలో ఆయన విశేష ప్రతిభ కనబరిచారని కొనియాడారు.బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్‌గా 2025-26 వార్షిక సంవత్సర ఉత్పత్తి, ఉత్పాద కత లక్ష్యాలను వంద శాతం రక్షణతో కూడిన విధానంలో పూర్తి చేసి సింగరేణిలో ఇతర అధికారులకు ఆదర్శంగా నిలిచారని తెలిపారు. గతంలో శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్‌పీ-3 & 3ఏ, ఆర్కే-5 గనుల్లో మేనేజర్‌గా, అనంతరం ఎస్ఆర్‌పీ గ్రూప్ ఏజెంట్‌గా విధులు నిర్వహించిన విజయ భాస్కర్ రెడ్డి కార్మికులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ నూతన సంస్కరణలను అమలు చేశారని అన్నారు. గనుల్లో కార్మికుల సంక్షేమం, భద్రత, రక్షణ చర్యల అమలులో ఎటువంటి రాజీ లేకుండా పనిచేసి కార్మికుల విశ్వాసాన్ని సంపాదించు కున్నారని నాయకులు తెలిపారు. ప్రస్తుతం బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్‌గా సంస్థ పురోగతితో పాటు కార్మిక సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తూ ఆదర్శ అధికారిగా కొనసాగు తున్నారని ఐఎన్‌టీయూసీ నాయకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు గరిగ స్వామి, ప్రకాష్ రావు, పి. వెంకటేశ్వర్లు, గోపాల్ రెడ్డి, జెట్టి మురహరి రావు, బెల్లంపల్లి ఏరియా కార్యదర్శులు బూర శ్రీనివాస్, మాధవ కృష్ణ, అంబేద్కర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సొగాల వామన్ కుమార్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజుల్లోనే రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించిన హత్య కేసును ఛేదించిన హాజీపూర్ పోలీసులు





భార్యతో పాటు నలుగురు నిందితుల అరెస్ట్

మంచిర్యాల, 26,మే ( ప్రజా జ్యోతి ): మంచిర్యాల జిల్లా హాజీపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించిన హత్య కేసును పోలీసులు కేవలం రెండు రోజుల్లోనే ఛేదించి, మృతుడి భార్యతో పాటు నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. వివరాల ప్రకారం మృతుడు సాయిని కుమార్ (40), గుడిపేట గ్రామానికి చెందిన వ్యవసాయదారుడు. ఈ నెల 22న ముల్కల్ల గ్రామ శివారులో అనుమానాస్పద స్థితిలో మృతదేహం లభించగా, మొదట ఇది రోడ్డు ప్రమాదంగా కనిపించింది. అయితే మృతుడి తల్లి సాయిని లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు హాజీపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. మృతుడి భార్య సాయిని భారతి కు గుడిపేట గ్రామానికి చెందిన లగిశెట్టి సురేందర్‌తో అక్రమ సంబంధం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ విషయం తెలుసుకున్న మృతుడు తరచూ మద్యం సేవించి భార్యను వేధించేవాడని వెల్లడైంది. ఇదే సమయంలో మృతుడు రామ్ మల్లేష్ వద్ద తీసుకున్న రూ.60 వేల అప్పు తిరిగి చెల్లించకపోవడంతో ఇద్దరి మధ్య విభేదాలు పెరిగాయి.మృతుడిని హత్య చేస్తే తమ అక్రమ సంబంధానికి అడ్డంకి తొలగిపోతుందని భావించిన భారతి, సురేందర్ లు కలిసి పథకం రచించినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి పేరిట పలు జీవిత బీమా పాలసీలు తీసుకుని, రామ్ మల్లేష్‌తో రూ.10 లక్షలకు హత్య ఒప్పందం కుదుర్చుకున్నారని, అందులో భాగంగా రూ.2 లక్షలు ముందస్తుగా చెల్లించినట్లు విచారణలో తేలింది. మల్లేష్ తనకు సహకరించేందుకు శ్రీరామ్ కుమార్‌ను కూడా కలుపుకున్నాడు.పథకం ప్రకారం మే 22 రాత్రి ముల్కల్ల గ్రామ శివారులో మృతుడికి అధిక మోతాదులో మద్యం తాగించి, ఇనుప సుత్తితో తలపై బలంగా కొట్టి హత్య చేసినట్లు పోలీసులు వివరించారు. అనంతరం ఘటనను రోడ్డు ప్రమాదంగా మలిచేందుకు మృతదేహాన్ని, మోటార్ సైకిల్‌ను రోడ్డుపై పడవేసి పరారైనట్లు తెలిపారు.ఈ కేసులో రామ్ మల్లేష్, శ్రీరామ్ కుమార్, సాయిని భారతి, లగిశెట్టి సురేందర్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి మోటార్ సైకిల్, మొబైల్ ఫోన్లు, రూ.25 వేల నగదు, హత్యకు ఉపయోగించిన ఇనుప సుత్తి, బీమా పాలసీ పత్రాలు తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.ఫిర్యాదు అందిన వెంటనే సాంకేతిక ఆధారాలు, నిఘా సమాచారంతో వేగంగా దర్యాప్తు చేపట్టి కేసును ఛేదించిన మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్ పర్యవేక్షణలో పనిచేసిన పరిశోధనాధికారి జి. రవీందర్, హాజీపూర్ ఎస్ఐ కిరణ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ సదానందం, పీసీలు చంద్రశేఖర్, గంగాధర్ తదితర సిబ్బందిని పోలీస్ అధికారులు అభినందించారు.

## 18 ఏళ్లు నిండాకే పెళ్లి

బాల్య వివాహాల అనర్థాలు వివరించిన సర్పంచ్





ఆసిఫాబాద్ మే 26 ప్రజా జ్యోతి ఆసిఫాబాద్ మండలంలోని అంకుశాపూర్ గ్రామ పంచాయతీలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా 'బాల్య వివాహం-బతుకు ఆగం' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ సంఘం అధ్యక్షుడు టేకం గంగారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ గంగారం మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్య సమస్యలు, విద్యకు దూరమయ్యే పరిస్థితులను వివరించారు. చిన్న వయసులో పెళ్లి చేస్తే ఆడపిల్లల భవిష్యత్తు ఆగమవుతుందని, చట్టప్రకారం ఇది నేరమని హెచ్చరించారు. 18 ఏళ్లు నిండిన తర్వాతే వివాహం చేయాలని గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సుజాత, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పాల్గొన్నారు

## సింగరేణిలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు రూ.53 లక్షలు

ఏరియాల వారీగా నిధుల కేటాయింపు..

జూన్ 2 వేడుకలకు అధికారుల ముమ్మర ఏర్పాట్లు



మంచిర్యాల, 26, మే (ప్రజాజ్యోతి):తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించేందుకు సింగరేణి యాజమాన్యం మొత్తం రూ.53 లక్షల నిధులను మంజూరు చేసింది. సింగరేణి వ్యాప్తంగా ఉన్న 12 ఏరియాలు, వివిధ విభాగాలకు ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తూ అధికారిక ఆదేశాలు జారీ చేసింది. జూన్ 2న జరిగే రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని యాజమాన్యం అన్ని ఏరియా అధికారులకు సూచనలు జారీ చేసింది .ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా సింగరేణి గనులు, కార్యాలయాలు, డిపార్ట్మెంట్ల వద్ద తెలంగాణ ఆవిర్భావ వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు అధికారులు ఇప్పటినుంచే ఏర్పాట్లు ప్రారంభించారు. గనుల ప్రాంతాల్లో ప్రత్యేక అలంకరణలు, తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడం, జెండా ఆవిష్కరణ, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉద్యోగులు--కార్మికుల ప్రతిభా ప్రదర్శనలు, క్రీడా పోటీలు, ఉత్తమ కార్మికుల సన్మాన కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రతిబింబించే కార్యక్రమాలకు ఈసారి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు సమాచారం. వేడుకల నిర్వహణకు సంబంధించి ఆర్జీ-1, ఆర్జీ-2, ఆర్జీ-3, భూపాలపల్లి, కొత్తగూడెం, సత్తుపల్లి, ఇల్లెందు, మణుగూరు, బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాలకు తలా రూ.3.20 లక్షలు చొప్పున కేటాయించారు. ఎస్టీపీపీకి రూ.1.25 లక్షలు, సింగరేణి భవన్‌కు రూ.1.50 లక్షలు, నైనీ బ్లాక్‌కు రూ.0.50 లక్షలు కేటాయించగా, కార్పొరేట్ స్థాయి ప్రధాన వేడుకల నిర్వహణ కోసం అత్యధికంగా రూ.14.55 లక్షలు మంజూరు చేశారు. ఇక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గనుల ప్రాంతాల్లో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, పాటల పోటీలు నిర్వహించే అవకాశముండగా, ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులు, కార్మికులకు ప్రత్యేక సన్మానాలు చేయనున్నట్లు సమాచారం. దీంతో జూన్ 2న సింగరేణి వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు మరింత ఘనంగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ఎప్పటిలాగే ఈసారి కూడా ఘనంగా తెలంగాణ ఫార్మేషన్ డే సెలబ్రేషన్స్ నిర్వహించాలి

## శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్

### ప్రత్యేక సన్నాహక సమావేశంలో అధికారులకు ఆదేశాలు





**మంచిర్యాల, 26 , మే (ప్రజాజ్యోతి):** మంచిర్యాల శ్రీరాంపూర్ ఏరియాలో ఎప్పటిలాగే ఈసారి కూడా " తెలంగాణ ఫార్మేషన్ డే సెలబ్రేషన్స్" ను ఘనంగా నిర్వహించాలని శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు--2026 నిర్వహణ పై శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని విభాగాల అధిపతులు, ఉన్నతాధికారులతో మంగళవారం జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రత్యేక సన్నాహక సమీక్షా సమావేశంను నిర్వహించారు. దశాబ్దాల స్వరాష్ట్ర పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన జూన్ 2న అధికారికంగా రాష్ట్ర అవతరణ వేడుకలను తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా కూడా అధికారికంగా వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు యాజమాన్యం ఏర్పాట్లు చేపడుతోంది. ఈ నేపథ్యంలో శ్రీరాంపూర్ ఏరియా పరిధిలో నిర్వహించే వేడుకలపై ముందస్తు సమీక్ష నిర్వహించిన జీఎం మునిగంటి శ్రీనివాస్ పలు సూచనలు చేశారు. ఉదయం నస్పూర్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నుంచి ర్యాలీ ప్రారంభించి, బతుకమ్మలు, పీర్ల ఊరేగింపు, ఒగ్గుడోలు, పోతరాజుల నృత్యాలతో కళాత్మకంగా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. సింగరేణి అధికారులు, ఉద్యోగులు ఆటపాటల మధ్య సింగరేణి ఉద్యోగుల నివాస ప్రాంగణాల గుండా జీఎం కార్యాలయానికి చేరుకుని, కార్యాలయం ఎదుట ఉన్న తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అనంతరం శ్రీరాంపూర్ జీఎం కార్యాలయ ప్రాంగణంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం, జాతీయ జెండా ఆవిష్కరణ, జాతీయ గీతాలాపన కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించాలని తెలిపారు. అదే రోజు సాయంత్రం ప్రగతి స్టేడియంలో నిర్వహించే వేడుకలకు పెద్ద ఎత్తున వచ్చే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులను ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా అన్ని కార్యక్రమాలు ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఎస్‌వోటూ జీఎం ఎన్. సత్యనారాయణ, సీఎంఓఏఐ శ్రీరాంపూర్ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, ఏజీఎం (ఈ అండ్ ఎం) రమణరావు, డీజీఎం (సివిల్) ఆనంద్ కుమార్, డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్, డీజీఎం (ఫారెస్ట్) హరినారాయణ, ఎస్టేట్ మేనేజర్ వరలక్ష్మి, డీవైపీఎం కిరణ్, సీనియర్ పీఓ సురేందర్, అన్ని గనుల ప్రాజెక్ట్ ఆఫీసర్లు, ఏజెంట్లు, మేనేజర్లు, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# రక్తదానం మహాదానం.. ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

### మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్

**మంచిర్యాల, 26,మే (ప్రజా జ్యోతి):** రక్తదానం మహాదానం అని, ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్ పిలుపునిచ్చారు.మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణలో మంగళవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, చాలా మంది విషయాలు కార్పొరేషన్ సంయుక్తంగా, సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య, మున్సిపల్ కమిషనర్ జి. అన్వేష్, కార్పొరేటర్లు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతిని ధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ ధర్ని మధుకర్ మాట్లాడుతూ రక్తదానం మహాదానమని, ఒక వ్యక్తి ఇచ్చే రక్తం మరో వ్యక్తికి ప్రాణదానం చేస్తుందని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం ఎంతో అవసరమవుతుందని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యువత సమాజ సేవలో భాగంగా తరచూ రక్తదాన శిబిరాల్లో పాల్గొనాలని సూచించారు. తలసేమియా, సికిల్ సెల్ వంటి వ్యాధులతో బాధపడుతున్న వారికి



రక్తం ఎంతో ఉపయోగపడు తుందన్నారు. రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యానికి ఎటువంటి ఇబ్బందులు ఉండవని, అపోహలను వీడి ప్రజలు రక్తదానం చేయాలని కోరారు.ఈ శిబిరంలో పలువురు స్వచ్ఛందంగా రక్తదానం చేసి అవసరమైన వారికి ప్రాణాపాయం నుంచి రక్షించేందుకు తమవంతు సహాయం అందించారు. మేయర్, డిప్యూటీ మేయర్, కమిషనర్ శిబిరాన్ని పరిశీలించి రక్తదాతలను అభినందించారు.రక్తదానం సమాజ సేవలో ఒక ముఖ్యమైన భాగమని అధికారులు అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బందిని అభినందిస్తూ, రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

# యూరియాకు రైతుల అవస్థలు

### ఆన్‌లైన్ బుకింగ్ పేరుతో జాప్యం: అధిక ధరలకు విక్రయాలు



**ఆసిఫాబాద్ మే 26 ప్రజా జ్యోతి**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో యూరియా కొనుగోలు రైతులకు సమస్యగా మారింది. ఆన్‌లైన్ యాప్‌లో బుకింగ్ చేసుకున్న 24 గంటల్లోనే తీసుకోవాలనే నిబంధనతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. యాప్‌లో బుకింగ్ చేసుకుని దుకాణాలకు వెళ్లిన రైతులకు వ్యాపారులు సర్వర్ సమస్య, స్టాక్ లేదనే సాకులతో రోజుల తరబడి తిప్పుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీంతో 24 గంటల గడువు ముగిసి బుకింగ్ రద్దవుతోంది. మళ్లీ బుకింగ్ చేసుకోవాల్సి వస్తోందని రైతులు పేర్కొంటున్నారు. వానకాలం సాగు ప్రారంభమైన నేపథ్యంలో పొలం పనులు వదిలి దుకాణాల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ధరల దోపిడీ: ప్రభుత్వం నిర్ణయించిన యూరియా బస్తా ధర రూ.268 నుంచి రూ.270 మాత్రమే. అయితే జిల్లా కేంద్రంలోని కొన్ని దుకాణాల్లో రూ.300, రూ.330, రూ.350 -500 600 చొప్పున విక్రయిస్తున్నట్లు రైతులు తెలిపారు. వ్యాపారులు సిండికేట్ గా మారి అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు విమర్శిస్తున్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి స్పందించి ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. రైతుల మాట: "యాప్ వినియోగం మాకు సరిగ్గా తెలియదు. తెలిసినవారితో బుకింగ్ చేయిస్తే 24 గంటల్లో తీసుకోవాలంటున్నారు. దుకాణానికి వస్తే రేపు రమ్మంటున్నారు. మళ్లీ వస్తే బుకింగ్ రద్దయిందని చెబుతున్నారు" అని స్థానిక రైతులు తెలిపారు.

# ఎస్ జి ఓ జగిత్యాల జిల్లా కమిషనర్ గా మండల వాసి



**జన్నారం,మే26 (ప్రజాజ్యోతి)** స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆర్గనైజేషన్ (ఎస్ జీ ఓ) జగిత్యాల జిల్లా కమిషనర్ గా జన్నారం మండలం కామన్ పల్లి గ్రామానికి చెందిన పేరం మహేందర్ నియమితులయ్యారు. నేషనల్ కమిషనర్ ఆఫ్ ఇండియా సోమవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన నియామకానికి సంబంధించిన వివరాలను రాష్ట్ర కమిషనర్ అశోక్ రాజ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. జిల్లాలో స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగం బలోపేతానికి విద్యార్థులలో క్రమశిక్షణ, స్వభావాన్ని పెంపొందించడానికి కృషి చేయాలని అన్నారు. జగిత్యాల జిల్లా ఎస్ జీ ఓ కమిషనర్ గా ఎన్నికైనందుకు ఆయనను పలువురు అభినందించారు. తనపై నమ్మకంతో బాధ్యత ను అప్పగించిన జాతీయ, రాష్ట్ర కమిటీలకు పేరం మహేందర్ కృతజ్ఞతలు తెలిపారు.

## రేపు మంచిర్యాలలోని సీనియర్ సిటిజెన్స్ సన్ షైన్ డే కేర్ సెంటర్ లో ఉచిత వైద్య శిబిరం



మంచిర్యాల, 26, మే (ప్రజాజ్యోతి):రేపు ( 28న గురువారం ) మంచిర్యాల్ జిల్లా కేంద్రం మంచిర్యాలలోని సీనియర్ సిటిజెన్స్ సన్ షైన్ డే కేర్ సెంటర్ లో ఉచిత వైద్య శిబిరం ను నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వయోవృద్ధుల సంక్షేమ సమాఖ్య జిల్లా అధ్యక్షులు సైండ్ల మొండయ్య, ప్రధాన కార్యదర్శి కె.ఎం.ఎస్ రెడ్డి లు తెలిపారు. తెలంగాణ వయోవృద్ధుల సంక్షేమ సమాఖ్య మంచి ర్యాల జిల్లా ఆధ్వర్యంలో మంచిర్యాల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 42, 43, 44 డివిజన్ ప్రజల కోసం ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ శిబిరం గురువారం ఉదయం 9 గంటలకు కాలేజీ రోడ్డులోని సన్ షైన్ డే కేర్ కేంద్రంలో నిర్వహించబడనుందని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రాంత ప్రజలు ఈ సదావకాశాన్ని వినియోగించుకొని ఆరోగ్య పరీక్షలు చేయించుకో వాలని కోరారు. శిబిరానికి హాజరయ్యే వారు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డు వెంట తీసుకురావాలని, ఆధార్ కార్డు ఆధారంగా హెల్త్ కార్డులు కూడా తయారు చేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ వయోవృద్ధుల సంక్షేమ సమాఖ్య జిల్లా అధ్యక్షులు సైండ్ల మొండయ్య, ప్రధాన కార్యదర్శి కె.ఎం.ఎస్ రెడ్డి మరియు కార్యవర్గ సభ్యులు పర్యవేక్షిస్తున్నారు.

## వడదెబ్బ తగిలి చిరు వ్యాపారి మృతి.



జన్నారం,మే26(ప్రజాజ్యోతి) జన్నారం మండలంలోని తొమ్మిది గుడిసెల పల్లె గ్రామానికి చెందిన మాదంశెట్టి రాజన్న(69) వడదెబ్బ తగిలి మృతి చెందాడు. మృతుడి భార్య మాదంశెట్టి పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై ఉదయ్ కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం జన్నారం మండలంలోని తొమ్మిది గుడిసెలపల్లి గ్రామానికి చెందిన మాదంశెట్టి రాజన్న అనే చిరు వ్యాపారి ఉదయం భోజనం చేసిన అనంతరం కిరాణా షాపుకు వెళ్తానని చెప్పి ఇంటి నుండి కిరాణా షాపుకు వెళ్తుండగా అదే గ్రామానికి చెందిన ముత్యం రాజలింగు ఇంటికి సమీపంలో స్పృహ కోల్పోయి పడిపోయి ఉన్నందున ముత్యం కృష్ణ అనే వ్యక్తి కింద పడిన మాదంశెట్టి రాజన్నను చూసి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా,ఆయన భార్య పద్మ, కూతురు రేగొండ లత అక్కడికి వెళ్లి ఎండతీవ్రత కు కిందపడ్డ రాజన్నను ఇంటికి తీసుకెళ్లి పడుకోబెట్టగా అప్పటికే చనిపోయాడు.వడదెబ్బ తగిలి చనిపోయాడని మృతుడి భార్య పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఉదయ్ కిరణ్ తెలిపారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిబంధనల ప్రకారం చేపట్టాలి



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల, 26,మే (ప్రజా జ్యోతి): రైతు సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఆయన సందర్శించారు. ధాన్యం దిగుమతి, నిల్వ ప్రక్రియలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం నిల్వ, తరలింపులో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేదా నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం మండల తహసిల్దార్ లతో కలిసి కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యం కొనుగోలు విధానాన్ని పరిశీలించారు.రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరతో రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు చేస్తోందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తూకం యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని గోదాముల్లో భద్రపరచాలని, తరలించిన మొక్కజొన్నలను కూడా గోదాముల్లోనే నిల్వ చేయాలన్నారు. మంచిర్యాల పట్టణంలోని ఎ.సి.సి ప్రాంతంలో గల హనుమాన్ ఆగ్రో ఇండస్ట్రీస్‌ను బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల, బెల్లంపల్లి, తాండూర్ (కోటపల్లి ఇంచార్జ్) తహసిల్దార్లు రఫతుల్లా, కృష్ణ, జ్యోత్స్నలతో కలిసి సందర్శించారు. ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎలాంటి అవాంతరాలు లేకుండా పారదర్శకంగా, వేగంగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి అనుగుణంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నిరోధించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య



మంచిర్యాల, 26, మే (ప్రజాజ్యోతి):విద్యార్థులు, యువతపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని పూర్తిగా నిరోధించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డీసీపీ భాస్కర్‌తో కలిసి మాదకద్రవ్యాల నియంత్రణపై త్రైమాసిక సమీక్ష సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణా, విక్రయం, వినియోగాన్ని అరికట్టేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. విద్యార్థులు, యువతలో మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించేందుకు ర్యాలీలు, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు, ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అలాగే మానసిక వైద్య నిపుణులతో శిబిరాలు ఏర్పాటు చేసి యువతకు కౌన్సెలింగ్ అందించాలని సూచించారు. మాదకద్రవ్యాల నియంత్రణలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ విద్యార్థుల ప్రవర్తనలో అసాధారణ మార్పులు గమనించిన వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డ్రగ్స్ రిహాబిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి బాధితులకు సేవలు అందిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో గంజాయి సాగును పూర్తిగా అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా సంక్షేమ శాఖ ద్వారా పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించాలని సూచించారు. అలాగే చట్ట విరుద్ధంగా మద్యం, గంజాయి, సిగరెట్లు విక్రయిస్తున్న లైసెన్స్ లేని దుకాణాలను గుర్తించి సీజ్ చేయాలని తెలిపారు. డీసీపీ భాస్కర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నిరోధిస్తున్నామని తెలిపారు. ఎక్కడైనా మత్తు పదార్థాల నిల్వలు ఉన్నట్లు సమాచారం తెలిసిన వెంటనే డయల్-100కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా సరిహద్దుల్లో శాశ్వత చెక్‌పోస్టులు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు .ఈ సమావేశంలో పోలీసు, విద్య, సంక్షేమ, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రైతు ధాన్యానికి కలెక్టర్ భరోసా

**మంచిర్యాలరూరల్ మే26(ప్రజాజ్యోతి )** మంచిర్యాల జిల్లాలో రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు, నిల్వ,రవాణా ప్రక్రియలను నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లాలోని పలు కొనుగోలు కేంద్రాలు రైస్ మిల్లులను సందర్శించి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లను పరిశీలించారు.హాజీపూర్ మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వరి రైస్ మిల్,శ్రీ సాయి మణికంఠ రైస్ మిల్‌లను మండల తహసిల్దార్ పుష్పలతతో కలిసి సందర్శించిన కలెక్టర్,ధాన్యం దిగుమతి,నిల్వ విధానాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని మిల్లర్లకు సూచించారు. అనంతరం లక్షెట్టిపేట మండలంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాము,ఇటిక్యాల కొనుగోలు కేంద్రాన్ని మండల తహసిల్దార్ దిలీప్ కుమార్‌తో కలిసి పరిశీలించారు.ప్రభుత్వం రైతుల వద్ద నుంచి మద్దతు ధరకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తోందని తెలిపారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు త్రాగునీరు,నీడ వంటి మౌలిక వసతులు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తూకం యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు అందుబాటులో



ఉంచాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని, మొక్కజొన్నలను గోదాములలో సక్రమంగా నిల్వ చేయాలని సూచించారు.అనంతరం మంచిర్యాల పట్టణంలోని ఎ.సి.సి.ప్రాంతంలో గల హనుమాన్ ఆగ్రో ఇండస్ట్రీస్‌ను బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, తహసిల్దార్లు రఫతుల్లా,కృష్ణ,జ్యోత్స్నలతో కలిసి సందర్శించి ధాన్యం నిల్వ, రవాణా ఏర్పాట్లను పరిశీలించారు. ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎలాంటి అవాంతరాలు లేకుండా పారదర్శకంగా,వేగవంతంగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు నిర్దేశిత లక్ష్యాలను సమయానికి పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఖానాపూర్లో ఈదురు గాలులతో వర్షం, కొనుగోలు కేంద్రాల్లో తడిసిన పంట ధాన్యలు ఆందోళనలో రైతులు

**కరెంటు లేక ఉక్కపోతలతో చీకట్లో మగ్గిన ప్రజలు**

**ఖానాపూర్ మే 26 (ప్రజా జ్యోతి)** మంగళవారం సాయంత్రం ఈదురు గాలులతో వర్షంతో పాటు కరెంటు లేక ఖానాపూర్ లో తీవ్ర ఆటంకాలు కలిగాయి విద్యుత్తు వైర్లు తగిలి స్తంభాలు నేలకొరిగి నివాస గృహాల ముంగిట్లతోపాటు వ్యాపార సంస్థలు వేసుకున్న రేకులు, వ్యాపార సంస్థలను సూచించే బోర్డులు హోర్డింగ్లు రోడ్డు అడ్డంగా పడి తీవ్ర అంతరాయం కలిగింది దీనికి తోడు స్తంభాలు విద్యుత్ వైర్లు చెట్లను ఆనుకొని కింద పడటంతో కరెంటు లేక చీకటి మయంగా మారింది ఇదురు గాలులా వర్షాల వల్ల డ్రైనేజీ నిండి రోడ్లపై వరదలుగా మారి వాహన చోదకులకు తీవ్ర ఇబ్బందుల తోపాటు చీకట్లో పదాచారులు నడవకుండా ఆటంకం కలగజేసాయి నిన్నటి వరకు తీవ్ర వేసవి వేడి తట్టుకోలేక వడదెబ్బలు తగిలి ఇబ్బందులు కలగడం,ఒకేసారి ప్రకృతి వైపరీత్యం గాలి దుమారాలు విద్యుత్కు ఆటంకం కలిగి పట్టణమంతా చీకటి మాయమైంది రాత్రి పది గంటల వరకు



విద్యుత్ అధికారులు పట్టణంలో అక్కడక్కడ నేలకొరిగిన స్తంభాలతో పాటు, చెట్ల మధ్యన చిక్కుకున్నవైర్లు చక్కదిద్దడానికి తీవ్ర ప్రయత్నాలు చేసిన కరెంటు వేసే పరిస్థితి లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు కలిగాయి ఒకేసారి వాతావరణం మారడంతో ఉక్కపోతలతో దోమల్తో నిద్రాహారాలకు ఆటంకం కలిగింది దీంతో అన్నిటికన్నా ప్రమాదకరం ప్రకృతి వైపరీత్యాలు మెందు అని పలువురు వ్యాఖ్యానించారు

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డికి ఘన సన్మానం





**కాటన్ జిన్నింగ్ అసోసియేషన్ అధ్వర్యంలో శాలువాతో స త్కారం**

**ఆదిలాబాద్ బ్యూరో, మే 26, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ కాటన్ జిన్నింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి ని మార్కెట్ కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మా నించారు.ఆయనతో పాటు మార్కెట్ కమిటీ సభ్యుడు ఉష్కేమ్ గణేష్‌ను కూడా శా లువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ రైతులకు మార్కెట్ యార్డ్‌లో మెరుగైన సౌకర్యాలు కల్పి స్తూ, వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు ప్రక్రియను పారద ర్శకంగా నిర్వహిస్తున్న శ్రీకాంత్ రెడ్డి సేవలను అభినందించా రు. రైతులకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా మార్కెట్ కమిటీ ప్రత్యేక చర్యలు తీసు కుంటోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాటన్ జిన్నింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు చిం తావార్ రాజకుమార్‌తో పాటు విలాస్, దినేష్ రెడ్డి, రాజేష్, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు సమిష్టిగా కృషి చేద్దాం

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య**



**మంచిర్యాల, 26, మే (ప్రజా జ్యోతి):**బాల్య వివాహాల నిర్మూలనకు సమిష్టిగా కృషి చేసి మంచిర్యాల జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. మంగళవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా సంక్షేమ వారోత్సవాల్లో బాల్య వివాహాల నిర్మూలనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిసిపి భాస్కర్‌తో కలిసి జిల్లా స్థాయి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. బాల్య వివాహాలు సమాజ అభివృద్ధికి అడ్డంకిగా మారుతున్నాయని, చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. బాల్య వివాహాల నిరోధక చట్టం ప్రకారం 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు బాలురకు వివాహాలు జరపడం చట్ట విరుద్ధమని తెలిపారు తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువత సమాజంలో అవగాహన పెంపొందించి బాల్య వివాహాలను అరికట్టేందుకు బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహాల నివారణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. అనంతరం బాల్య వివాహాల దుష్ప్రభావాలు, చట్టపరమైన అంశాలు, నివారణ చర్యలపై రూపొందించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, బెల్లంపల్లి ఏసీపీలు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభను విజయవంతం చేయాలి

**కార్యకర్తలకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడి పిలుపు**



**ఆసిఫాబాద్ మే 26 ప్రజా జ్యోతి** జూన్ 1న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకు రానున్న సందర్భంగా నిర్వహించే భారీ ప్రజాసభను విజయవంతం చేయాలని వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ పిలుపునిచ్చారు.సోమవారం మండల కేంద్రంలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సీఎం సభలో వివరించనున్నట్లు తెలిపారు. ప్రజా పాలన, రైతు సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ప్రతి గ్రామం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజనులు అభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికి కాంగ్రెస్ పార్టీ బలాన్ని చాటాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో సింగరేణి స్కామ్‌ల గనిగా మారింది

## బంగారు బాతులాంటి సింగరేణిని అప్పుల కుప్పగా మార్చారు

## మాజీ మంత్రి హరీష్ రావు

**మంచిర్యాల, 26,మే (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి సంస్థ పరిస్థితి ఆందోళనకరంగా మారిందని, ఒకప్పుడు సిరులగనిగా ఉన్న సింగరేణిని స్కామ్‌ల గనిగా మార్చారని మాజీ మంత్రి, అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు విమర్శించారు. తెలంగాణ భవన్‌లో తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు పలువురు పార్టీ నాయకులు పాల్గొని మాట్లాడారు.తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం యూనియన్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శాసనమండలి సభ్యులు మధుసూదనరెడ్డి చారి ఎల్. రమణ ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి మాజీ ఎమ్మెల్యేలు నడిపెల్లి దివాకర్ రావు దుర్గం చిన్నయ్య ,బాల్క సుమన్ రేగా కాంత రావు పుట్ట మధు , కోరుకంటి చందర్ హరిప్రియ నాయక్ గండ్ర వెంకట రమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ నాయకులు, చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, జనరల్ సెక్రటరీ కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నూనె కొమురయ్య, సంపత్ కుమార్, కోశాధికారి చెల్పూరి సతీష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు హయాంలో సింగరేణిలో ఉద్యోగాలను తగ్గిస్తే, కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం 19 వేల ఉద్యోగాలు కల్పించి సంస్థకు జీవం పోసిందన్నారు. ఉద్యోగాలు ఇవ్వడం బీఆర్ఎస్ పని అయితే, ఉన్న ఉద్యోగాలను తొలగించడం కాంగ్రెస్ పని అని విమర్శించారు. 2014లో సింగరేణికి రావాల్సిన బకాయిలు కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే ఉండగా, కాంగ్రెస్ పాలనలో అవి రూ.21 వేల కోట్లకు పెరిగాయని ఆరోపించారు. కరెంట్ బకాయిల రూపంలో మరో రూ.20 వేల కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఒకప్పుడు ఫిక్స్‌డ్ డిపాజిట్లు కలిగిన సింగరేణి ప్రస్తుతం ఓవర్ డ్రాఫ్ట్ పరిస్థితికి చేరుకుందని అన్నారు. సింగరేణి అధికారిక వెబ్‌సైట్‌లో 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వ ఉందని చూపిస్తున్నారని, ఆ బొగ్గుపై ఆదాయం వచ్చినట్లు ఇన్‌కమ్ ట్యాక్స్ కూడా చెల్లించారని, అయితే రూ.1600 కోట్ల విలువైన ఆ బొగ్గు ఎక్కడ ఉందో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రాజస్థాన్‌లో జైసల్మేర్ ప్రాంతంలో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు పేరుతో భారీ అవినీతి జరుగుతోందని, టెండర్లలో మొబిలైజేషన్ అడ్వాన్సుల ద్వారా కమిషన్లు దండుకుంటున్నారని ఆరోపించారు. పీపీఏ, డీపీఆర్




అనుమతులు లేకుండానే సివిల్ పనులు ప్రారంభించారని అన్నారు. థర్మల్ పవర్ ప్రాజెక్టులు ఆలస్యం కావడం వల్ల కోట్ల రూపాయల నష్టం వస్తోందన్నారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి . కిషన్ రెడ్డి వెంటనే సింగరేణిలో జరుగుతున్న అవినీతిపై స్పష్టత ఇవ్వాలని, కేంద్ర కమిటీ నివేదికను పబ్లిక్ డొమైన్‌లో విడుదల చేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

**కాంగ్రెస్ హటావో -- సింగరేణి బచావో**

**కార్మికుల హామీలను మోసం చేసిన ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ**

**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

సింగరేణిని నికర లాభాల సంస్థగా నిలిపిన బీఆర్ఎస్ పాలన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్లలోనే సంస్థను భ్రష్టుపట్టించిందని మాజీ మంత్రి, తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం గౌరవాధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. తెలంగాణ భవన్‌లో జరిగిన టీబీజీకేఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ హయాంలో సింగరేణి అభివృద్ధి, కార్మిక సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేశారని, దాని ఫలితంగా సంస్థ వేల కోట్ల లాభాల్లో నిలిచిందన్నారు. అయితే ప్రస్తుతం అవినీతి పెరిగిపోవడంతో జీతాలు చెల్లించేందుకు కూడా అప్పులు తీసుకునే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు సంవత్సరాల క్రితం జరిగిన యూనియన్ ఎన్నికల్లో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ నాయకులు 40కు పైగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని, కానీ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు. 250 గజాల ఇంటి స్థలం, రూ.20 లక్షల రుణం, పెర్క్స్‌పై ఇన్‌కమ్ ట్యాక్స్ రీఫండ్, ప్రతి నెల రెండు మెడికల్ బోర్డులు ఏర్పాటు చేసి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి కార్మికులను మోసం చేశారని ఆరోపించారు. సింగరేణికి రావాల్సిన బొగ్గు, కరెంట్ బకాయిలు రూ.45 వేల కోట్లకు పైగా ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రెగ్యులర్ మెడికల్ బోర్డులు నిర్వహించాలని, లేదంటే వచ్చే నెలలో ఉద్యమ కార్యాచరణ ప్రకటించి కార్మికులను చైతన్యపరిచి పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## భావోద్వేగానికి లోనైన ఎస్పీ

**హెడ్ కానిస్టేబుల్ మృతిపై కన్నీటి నివాళి**


**బాపూరావు కుటుంబానికి రూ.30 వేల సాయం**



**ఆసిఫాబాద్ మే 26 ప్రజా జ్యోతి** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం బంబారా గ్రామానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ జాడి బాపూరావు సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన రెబ్బెన పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. 1993 పోలీస్ బ్యాచ్‌కు చెందిన బాపూరావు మృతితో పోలీస్ శాఖలో విషాదం నెలకొంది. మంగళవారం బంబారా గ్రామంలో నిర్వహించిన అంతిమయాత్రలో జిల్లా ఎస్పీ నితికా పంత్ పాల్గొని బాపూరావు భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. భావోద్వేగానికి లోనైన ఎస్పీ, అంత్యక్రియల నిమిత్తం తక్షణ సహాయంగా రూ.30 వేల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేసి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) చిత్తరంజన్, ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్, జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షుడు విజయశంకర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు వేణుగోపాల్, శ్రీనివాస్, వామనమూర్తి, సంజయ్, ఎస్సైలు వెంకటకృష్ణ, మహేందర్, పోలీస్ సిబ్బంది పెద్దఎత్తున పాల్గొని నివాళులర్పించారు.

## స్కౌట్/గైడ్స్ జిల్లా కమిషనర్‌గా రాజ్‌కుమార్ నేషనల్ కమిషనర్

**ఉత్తర్వులు: రాష్ట్ర కమిషనర్ అశోక్ రాజ్ వెల్లడి**



**ఆసిఫాబాద్ మే 26 ప్రజా జ్యోతి** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా 'ది స్కౌట్/గైడ్స్ ఆర్గనైజేషన్' (ఎస్‌జీఓ) జిల్లా కమిషనర్‌గా కుమ్మరి రాజ్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు నేషనల్ కమిషనర్ ఆఫ్ ఇండియా (న్యూఢిల్లీ) మంగళవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.నియామక వివరాలను తెలంగాణ రాష్ట్ర కమిషనర్ అశోక్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో స్కౌట్, గైడ్స్ విభాగాన్ని బలోపేతం చేసేందుకు, విద్యార్థుల్లో క్రమశిక్షణ, సేవాభావాన్ని పెంపొందించేందుకు రాజ్‌కుమార్ కృషి చేస్తారని ఆయన పేర్కొన్నారు.రాజ్‌కుమార్ నియామకంపై జిల్లాలోని విద్యావేత్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జాతీయ, రాష్ట్ర కమిటీలకు రాజ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు

## జీవో 60 ప్రకారం వేతనాలివ్వాలి

**డీసీసీ అధ్యక్షురాలికి మున్సిపల్ కార్మికుల వినతి**



**ఆసిఫాబాద్ మే 26 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు జీవో నెం.60 ప్రకారం వేతనాలు చెల్లించాలని కోరుతూ సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ) జిల్లా కమిటీ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్కకు వినతిపత్రం అందజేసింది.మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సుగుణక్కను కలిసిన కార్మికులు తమ సమస్యలను వివరించారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఏర్పడి 26 నెలలు పూర్తవుతున్నప్పటికీ ఇప్పటికీ గ్రామపంచాయతీ వేతనాలే చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికులకు వర్తించే నిబంధనల ప్రకారం వెంటనే వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించి శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని సుగుణక్క హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు రాజు, శంకర్, ప్రభాకర్, నాగరాజ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలి



**ఆసిఫాబాద్ మే 26: ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి అనుముల రేవంత్ రెడ్డి జూన్ 1న కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాకు రానున్న సందర్భంగా నిర్వహించే సభను విజయవంతం చేయాలని వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు ఉప్పుల కృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజనులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# బడిబాటను విజయవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య**

**మంచిర్యాల, 26, మే (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లాలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. మంగళవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్యతో కలిసి అధికారులతో బడిబాట కార్యక్రమ నిర్వహణపై సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి పాఠశాలలో అదనంగా 10 శాతం అడ్మిషన్లు పెంచేందుకు వివిధ శాఖల జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మండల విద్యాధి కారులు, ప్రధానోపాధ్యాయులు స్థానిక సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, స్వయం సహాయ సంఘాలు, యువజన సంఘాలు, పూర్వ విద్యార్థుల సహకారంతో బడిబాట కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 34 జీరో ఎన్రోల్మెంట్ పాఠశాలలు ఉన్నాయని, వీలైనంత వరకు వాటిని పునఃప్రారంభించే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. గత సంవత్సరం జిల్లాలో అడ్మిషన్లు నాలుగు శాతం పెరిగాయని, ఈ విద్యా సంవత్సరంలో 10 శాతం పెంపు లక్ష్యంగా అందరూ సమిష్టి గా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం అమలు చేయనున్నట్లు తెలిపారు. మరుగుదొడ్లు లేని పాఠశాలలను గుర్తించి తక్షణమే



అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం జిల్లాలో 44 ప్రీ-ప్రైమరీ పాఠశాలలు నడుస్తుండగా, వచ్చే ఏడాది మరో 81 ప్రీ-ప్రైమరీ పాఠశాలలు ప్రారంభం కానున్నట్లు వెల్లడించారు. పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలు, పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ ఫలితాల్లో విద్యార్థులు సాధించిన విజయాలను తల్లిదండ్రులకు వివరించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును గణనీయంగా పెంచేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి రాజేశ్వరి, షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ అధికారి దుర్గాప్రసాద్, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు ముత్యబోయిన భరత్, జంబోజు సత్తయ్య, కే. విజయలక్ష్మి, కుమ్మరి కృష్ణమూర్తి, అడిచర్ల రాజకుమార్, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

# నిజాయితీగా పని చేయాలి

-సమయపాలన క్రమశిక్షణ పాటించాలిప్రజా సమస్యలను విపిఓ ద్వారా పరిష్కరించేలా చేయాలి

-మండలంలో అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలి బోథ్ పోలీస్ స్టేషన్ పరిశీలన.

-మండలంలో ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా చర్యలు చేపట్టాలి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

-గంజాయి, గుడుంబా, రాయితీ బియ్యం, పశువుల అక్రమ రవాణా పై దృష్టి సారించాలి.

-రికార్డుల నవీకరణ ఎప్పటికప్పుడు జరగాలని సూచన.





**బోథ్, మే 26 (ప్రజా జ్యోతి)** సిబ్బంది విధులలో క్రమశిక్షణ, సమయపాలన, నీతి నిజాయితీతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ రోజు బోథ్ పోలీస్ స్టేషన్ ను పరిశీలించడం జరిగింది. మొదటగా పోలీస్ స్టేషన్లో ఉన్న వాహనాల ప్రస్తుత స్థితిగతులపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రికార్డుల నవీకరణ ఎప్పటికప్పుడు జరగాలని తెలిపారు. విపిఓ విధానాన్ని అమలు చేస్తూ గ్రామస్థాయిలో జరిగే ప్రతి అసాంఘిక కార్యకలాపాలపై పూర్తి నిఘా ఏర్పాటు చేయాలని, సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా మండల పరిధిలో గంజాయి లేకుండా గంజాయి రహిత జిల్లా ఏర్పాటుకు కృషి చేయాలని అదేవిధంగా గుడుంబా లేకుండా, ప్రభుత్వ రాహితీ బియ్యం అక్రమంగా తరలకుండా, పశువుల రవాణా జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని, మండలంలో ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా పర్యవేక్షించాలని తెలిపారు. పెండింగ్ కేసులు పూర్తి చేసి చార్జిషీట్‌లు దాఖలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, బోథ్ సిఐ డి గురుస్వామి,బోథ్ ఎస్ఐ వి పురుషోత్తం, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికలో తీరిన నీటి కష్టాలు

**చేతి పంపు ఏర్పాటు: సర్పంచ్ ఆనందరావు చౌరవ**



**కేరమేరి మే 26 ప్రజా జ్యోతి** కెరమెరి మండల కేంద్రమైన కెరమెరిలోని స్మశాన వాటికలో అంతిమ సంస్కారాలు నిర్వహించే సమయంలో నీటి సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. సమస్య ను గుర్తించిన సర్పంచ్ పెందోర్ ఆనందరావు చౌరవ తీసుకుని పరిష్కరించారు. చాలా సంవత్సరాల క్రితం స్మశాన వాటికలో వేసి మూలన పడిన బోరుబావిని ఉప సర్పంచ్ శ్రీకాంత్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు. వెంటనే మరమ్మతులు చేయించి నూతన చేతి పంపును ఏర్పాటు చేశారు. దీంతో ఇకపై అంతిమ కార్యక్రమాలకు వచ్చే వారికి నీటి ఇబ్బందులు తీరనున్నాయి. గ్రామపంచాయతీ చౌరవతో నీటి సౌకర్యం కల్పించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై వెంటనే స్పందించడం అభినందనీయమని కొనియాడారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ కె. హరిత**



**కేరమెరి మే 26 ప్రజాజ్యోతి** జూన్ 1వ తేదీన కొమరంభీం ఆసిఫాబాద్ మండలం కొలం కొఠారి గ్రామానికి ముఖ్యమంత్రి విచ్చేస్తున్నందున, అందుకు సంబంధించిన అన్ని రకాల ఏర్పాట్లను అత్యంత పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రోజున కెరమెరి మండలం కోలం కొఠారి గ్రామాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. దాస్, ఆసిఫాబాద్ ఆర్డీఓ (=ఖా) లోకేశ్వర్ రావు, రాష్ట్ర ఇంజనీరింగ్ ముఖ్య అధికారులు మరియు ఇతర శాఖల ఉన్నతాధికారులతో కలిసి కలెక్టర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి గారి పర్యటన నిమిత్తం హెలిప్యాడ్ పనులను త్వరితగతిన, సంపూర్ణంగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామంలో అంతర్గత రహదారులు, మురికి కాలువల పూడికతీత పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని స్పష్టం చేశారు. గ్రామంలో నిరుపయోగంగా ఉన్న పాత నిర్మాణాలను, మురికి కాలువల వద్ద ఉన్న చెత్తాచెదారాన్ని వెంటనే తొలగించాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ప్రారంభించబోయే సీసీ రహదారి ఇరువైపులా ముగ్గులు వేయాలని, ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులకు అందజేసేందుకు సర్వసిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గృహాలను చక్కగా అలంకరించాలని, ఇందిరమ్మ ఇళ్ల ముందు పరిసరాలు చాలా శుభ్రంగా ఉండాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి లబ్ధిదారులతో నేరుగా ముఖాముఖి మాట్లాడే అవకాశం ఉన్నందున, అందుకోసం ప్రత్యేక వేదికను సిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా, సభకు విచ్చేసే ప్రజలకు మరియు లబ్ధిదారులకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, అవసరమైన చోట్ల షామియానాలు, కుర్చీలు సిద్ధం చేసి ఉంచాలని అధికారులకు సూచించారు. ముఖ్యమంత్?

# 20నెలలుగా వేతనాలు చెల్లించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న పంచాయితీ అధికారులు

గ్రామ పంచాయతీ కార్మికులు బ్రతికేదేలా? పస్తులతో విధులు నిర్వ హించవలసిన పరిస్థితి దాపురించింది

చనిపోయిన కార్మికుల కుటుంబాలకు 2 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చేయకపోవడం వల్ల తీవ్ర నష్టం:

ప్రభుత్వం ద్వారా సప్లై కార్మికులకు యూనిఫాం, సబ్బులు,ఆయిల్, మాస్కులు,గ్లౌజులు సేఫ్టీ కిట్స్ ఎక్కడ అందడం లేదని నిలదీశారు:

జిల్లా పంచాయతీ అధికారులకు కార్మికుల సమస్యలపై వేతనాలపై లిఖితపూర్వకంగా ఫిర్యా దు చేసినప్పటికీ జిల్లా పంచాయతీ అధికారులు పట్టించుకోవడం దారుణంఇది చాలా దుర్మార్గం జిల్లా అధికారులు, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి వేతనాలు చెల్లించాలి:

గ్రామపంచాయతీ యూనియన్ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరిక శ్రీకాంత్:



**మే 26, సిర్పూర్(టి) నియోగ వర్గ ప్రతినిధి ప్రజజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాసిర్పూర్(టి)మండల కేంద్రము గ్రామపంచా యతీ కార్మికుల అత్యవసర సమావేశానికి గ్రామ పంచాయితీ యూనియన్ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరిక శ్రీకాంత్ ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామ పంచాయతీ కార్మికులతో కలిసి మాట్లాడుతూ. గత 20 నెలలుగా గ్రామపంచా యతీ కార్మికులకు వేతనాలు చెల్లించకుండా పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ అధికారు లు బ్రతికేదేలా? పస్తులతో విధులు నిర్వ హించవలసిన పరిస్థితి దాపురించిందని దుయ్య బట్టారు. చాలా దుర్మార్గం అని అన్నారు. మండల అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారులు,పంచాయతీ డివిజన్ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి గ్రామపంచా యతీ కార్మికుల రావల సిన 20 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనియెడల పంచాయతీ కార్మికులతో కలిసి ఆందోళనాలు ముమ్మరం చేస్తామని హెచ్చరించారు.ఏ రాష్ట్రం లో కూడా ఇప్పటివరకు పంచాయతీ కార్మికుల వేతనాలు ఆపలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా పంచాయతీ అధికారికి పలుమార్లు పంచాయతీ కార్మికుల సమస్యలపై, వేతనాలపై పలుమార్లు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించు కోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధం గా గ్రామ పంచాయతీ కార్మికులు చనిపోతే 2 లక్షల రూపాయలు వారి కుటుంబాలకు రావలసిన ఇన్సూరెన్స్ చేయక పోవడం వల్ల కార్మికుల కుటుంబాలు నష్ట పోతు న్నారని దుయ్యబట్టారు. కార్మికులకు ప్రభుత్వం అందజేసే యూనిఫామ్ లు,సబ్బులు,,ఆయిల్, మాస్కులు,గ్లౌజెస్ లు సేఫ్టీ కిట్స్ జిల్లాలో ఎక్కడ అందడం లేదని నిలదీ శారు.కార్మిక సంఘాలు ఎన్నోసార్లు విన్నవించి నప్పటికీ సమస్యలు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని అన్నారు ఇప్పటికైనా కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ యూనియన్ అధ్యక్షులు భార్గవ్ ఉపాధ్యక్షులు నాగేష్,రాజమ్మ, రాజు మారుతి, భార్గవ్, లక్ష్మి శాంత,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు 20నెలలుగా వేతనాలు చెల్లించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న పంచాయితీ అధికారులు

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో మహిళ వారోత్సవాల్లో భాగంగా

బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన కల్పించిన, చైల్డ్ లైన్ సూపర్వైజర్ ఝాన్సీ రాణి

ముఖ్య అతిథిగా పాల్గొన్న సిర్పూర్(టి)మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఒడ్డేటి నాగమణి:



**మే 26, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాసిర్పూర్(టి) మండల కేంద్రంలోని బెస్తవాడ అంగన్వాడి కేంద్రంలో బాల్య వివాహాల నిర్మూల న పై అవగాహన కల్పించిన చైల్డ్ లైన్ సూపర్వైజర్ ఝాన్సీ లక్ష్మి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో మహిళ వారోత్సవాల్లో భాగంగా బెస్తవాడ అంగ న్వాడి కేంద్రంలో గ్రామపెద్ద లకు,మహిళలకు కిశోర బాలికలకు బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి సిర్పూర్ (టి) మేజర్ గ్రామపంచా యతీ సర్పంచ్ ఒడ్డేటి నాగమణి పాల్గొన్నారు. అంగన్వాడి సూపర్వైజర్ పద్మ, చైల్డ్ లైన్ కౌన్సిలర్ రవళి, పోలీసులు సురేఖ, సాయికుమార్,అంగన్వాడి టీచర్లు, పూజారులు శివరాం శర్మ శ్రీకాంత్ శర్మ లతో కలిసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బాల్యవివాహాల నిర్మూల నపై కిశోర బాలికలకు, మహిళలకు,గ్రామ పెద్ద లకు, అంగన్వాడి టీచర్లకు చైల్డ్ లైన్ సూపర్వైజర్ ఝాన్సీ రాణి వివరించి, విశ్లేషించి, క్లుప్తకరించి అవగాహన కల్పించారు. అనంతరం చైల్డ్ లైన్ సూపర్వైజర్ ఝాన్సీ రాణి మాట్లాడుతూ. ...బాల్య వివాహాలు చేయడంతో బాల్యంలోనే బాలికల బతుకు ఆగమవుతుందని అన్నారు. యుక్త వయసు బాలికలకు వివాహానికి 18 సంవత్సరాలు, పురుషుల కు 21 సం: లు పూర్తయిన తర్వాతనే వివాహం చేయాలని సూచించారు. 18 సం"నిండకముందు వివాహము చేసినట్లు ఐతే బాలికలకు శారీరక , మానసిక ఎదుగుదల అంతరించిపోతుందని అన్నారు.కిశోర బాలికలు చదువుపై దృష్టి సాధించా లని విద్యాతోనే సామాజి కంగా,ఆర్థికంగా అన్ని రంగాలో అభివృద్ధి సాధ్య మవుతుందని సూచించా రు.బాల్యవివాహాలు చట్ట రీత్యా నేరమని అన్నారు. ఎవరైనా చెప్పకుండా బాల్య వివాహాలు జరిపి నట్లయితే కుటుంబసభ్యు లు,పూజారులు,బంధువు లపై చట్టరీత్యా చర్యలు తీసుకొని కేసును నమో దు చేయడం జరుగుతుం దని అన్నారు.పూజారులు వివాహాలు జరిపించే ముందు వారి యొక్క వయస్సును పరిశీలించి ధ్రువీకరించిన తర్వాతనే వివాహాలు జరిపించాలని కోరారు.కిశోర బాలికలు చదువు పై దృష్టి పెట్టాలని విద్య తోనే సామాజికంగా, ఆర్థికంగా అన్నిరంగాలలో అభివృద్ధి సాధ్యం అవుతుంది సూచించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తల్లులు,మహిళలు,కిశోర బాలికలు, అంగన్వాడీ టీచర్లు ఉమ, అర్చన, కల్పన , ఆయాలు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి సభను విజయ వంతం చేయాలి మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు



కేరమెరి మే 26 ప్రజాజ్యోతి కెరమేరి మండలంలో మంగళ వారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే శ్రీ ఆత్రం సక్కు గారు పాల్గొని ప్రసంగించారు జూన్ ఒకటో తేదీన మన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు మన కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు రానున్నారు కావునా వారి యొక్క సభకు వాహనాల ఏర్పాటు జన సమీకరణ చేయడానికి దిశ నిర్దేశం చేయటం జరిగింది. ఈ కార్య క్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎండి మూనిర్ అహ్మద్ గారు మండల అధ్యక్షుడు ఆత్రం కుసుం రావు సర్పంచ్లు ఆత్రం లక్ష్మన్ కుమ్రాం మోతుబాయ్ న్యనేశ్వర్. కుమ్రమ్ భీమ్ రావ్. ఆత్రం అన్నిగా. చకటి శ్రీనివాస్. చిత్రారేఖ అముల్. వివిధ గ్రామ పంచాయితీ ల ఉప సర్పంచ్ లు మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపీటీసీ లు కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు

## జిల్లాఎస్పీ నీతిక పంత్ ఆదేశాల మేరకు కాగజ్న గర్ డిఎస్పి వహీదుద్దీన్ సూచన మేరకు సిఐ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో సిర్పూర్(టి) చింత కుంట లో కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రాం నిర్వహణ

పాల్గొన్న సిర్పూర్(టి), కౌటాల,చింతలమానేపల్లి బెజ్జూర్,ఎస్.ఐ,లతో పాటు 50 మంది పోలీసు సిబ్బంది:

గుడుంబా తయారీకి ఉపయోగించే 500 లీటర్ల పానకంధ్వంసం,3 నుండి. 15.లీటర్ల గుడుంబా స్వాధీనం,కేసు నమోదు:

మత్తు పదార్థాలు గంజాయి నిర్మూలన సైబర్ క్రైమ్ రోడ్ సేఫ్టీ పై ప్రజలకు అవగాహన:



మే 26 సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నీతిక పంత్ ఆదేశాల మేరకు, కాగజ్న గర్ డిఎస్పి వహీదుద్దీన్ సూచన మేరకు కౌటాల సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో సిర్పూర్ (టి) కౌటాల, చింతలమానేపల్లి, బెజ్జూర్ ఎస్.ఐ లతోపాటు 50 మంది పోలీస్ సిబ్బందితో కలిసిసిర్పూర్(టి)మండల కేంద్రంలోని చింతకుంట గ్రామంలో కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రాం నిర్వ హించారు. గుడుంబా తయారీకి ఉపయోగించే 500 లీటర్ల పానకాన్ని ధ్వంసం చేశారు.ముగ్గురి వద్ద నుండి 15 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసు కొని కేసులు నమోదు చేశారు. అనంతరం గంజాయి,మత్తు పదార్థాలు నిర్మూలన,రోడ్ సేఫ్టీ, సైబర్ క్రైమ్ పై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు, పోలీస్ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు.



సొనాల, మే 26 ( ప్రజాజ్యోతి ) :జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. సొనాల మండలంలోని గుట్టపాక్క తండా గ్రామంలో నిర్వహించిన కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమంలో నార్కోటిక్ జాగిలం "రోమా" సహాయంతో తనిఖీలు నిర్వహించగా 120 గ్రాముల గంజాయి లభ్యమైనట్లు వెల్లడించారు.జాగిలం రోమా అనుమానాస్పద ప్రాంతాలను పరిశీలిస్తూ తనిఖీలు నిర్వహించగా నిందితుడు రాథోడ్ న్యాల్ సింగ్ వద్ద గంజాయి ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం నిందితుడిపై సంబంధిత సెక్షన్ల కింద బోథ్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల విక్రయం, రవాణా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ ఇంద్రవర్ధన్, బోథ్ సీఐ గురుస్వామి, బోథ్, నేరడిగొండ, బజార్ హత్నూర్ ఎస్సైలు, క్యూఆర్టీ ఫోర్స్, సివిల్ సిబ్బంది, బీడీ టీం తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**మన్నూరు లో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' వారోత్సవాలు**



**గుడిహత్నూర్ మే 26, (ప్రజా జ్యోతి):** బాల్య వివా హాలు సమాజానికి హానికరమని, చిన్నారుల భవిష్య త్తును దెబ్బతీస్తాయని అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బాల్య వివాహాలను ఎవరు ప్రోత్సహించవద్దని పేర్కొ న్నారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణా ళిక, మహిళా వారోత్సవాల సమావేశంను మంగళవారం గుడిహత్నూర్ మండలంలోని మన్నూ రిలో గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేర మని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతా ల్లో బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలని, ఇందు కోసం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో పాటు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. విద్యతోనే బాలికల భవిష్యత్తు మారుతుందని, బాల్య వివాహాల వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించడానికి కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం గుడుహత్నూర్ సర్పంచ్ ఆడే శీల మాట్లా డారు. మహిళల ఆర్థిక, సామాజిక సాధికారత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఒక్క మహిళ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్వయం సహాయక సంఘాల బలోపేతానికి, మహిళల ఆర్థిక స్వావలంబనకు ఈ వారోత్సవాలు ఎంతో దోహ దపడతాయని తెలిపారు. సమాజంలో మహిళలు, బాలికల రక్షణ అత్యంత ముఖ్యమని, వారి భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో ప్రవంతి, సీఈవో రవి, డీపీవో రమేష్, డీపీఆర్వో విష్ణు వర్ధన్, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ వార్డు సభ్యులు గోడపురం గంగాధర్ మృతి



**ఖానాపూర్ మే 26( ప్రజా జ్యోతి)** ఖానాపూర్ పట్టణానికి చెందిన మాజీ వార్డు సభ్యులు గోడపురం (హత్నూర్) గంగాధర్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మూడు రోజుల క్రితం అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు శివాజీ నగర్ విధికి చెందిన గంగాధర్ వార్డు మెంబర్గా, బీడీ కమిషన్ కంపెనీ ఏజెంట్గా పనిచేశారు. మధ్యతరగతికి చెందిన గంగాధర్ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని వీధి ప్రజలు కోరుతున్నారు గోడపురం గంగాధర్ మృతి పట్ల శివాజీ నగర్ యువజన సంఘం ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చింది

## కచ్ కంటిలో ఉపాధి హామీ కూలీలకు భోజనం ఏర్పాటు చేసిన సర్పంచ్ కుర్ర దత్తు





**అదిలాబాద్ టౌన్, మే 26 ( ప్రజా జ్యోతి )** అదిలాబాద్ మండలం కచ్ కంటి గ్రామంలో ఉపాధి హామీ కూ లీల కోసం సోమవారం సర్పంచ్ కుర్ర దత్తు, ఉప సర్పంచ్ ముస్కు రాజు భోజనం ఏర్పాటు చేశారు. ఉపాధి హామీ కూలీలు ఉదయం ఎండను లెక్క చేయకుండా వారు చేస్తున్న పనికి వారికి ఉన్నచోటనే సర్పంచ్ భోజనం ఏర్పాటు చేయడంతో కూలీలు ఆనందం వ్యక్తం చేశారు. ఎండలు ఎక్కువగా ఉండటంతో వారికి మంచినీరు, ఇతర సౌకర్యాలు కల్పిస్తామన్నారు . కార్యక్రమంలో ఏ పీ ఓ జాకీర్, ఈసీ రాకేష్, క్షేత్ర సహాయకుడు సోమన్న, పంచాయతీ సెక్రెటరీ షేక్ వసీం, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియ వెంట వెంటనే పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**లక్షణ చాంద, మే 26 (ప్రజా జ్యోతి)** జిల్లాలో ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను వేగవంతంగా నిరంతరాయంగా పూర్తి చేస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.మంగళవారం రోజున లక్ష్మణ చాంద మండలంలోని తిరుపల్లి గ్రామంలోని గోదామును కలెక్టర్ సందర్శించి, ట్రాక్టర్ల ద్వారా జరుగుతున్న వరి ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు ఇబ్బందులు పడకుండా ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను వెంట వెంటనే పూర్తి చేయాలని సూచించారు. గోదాం మొత్తం నిల్వ సామర్థ్యం, ఇప్పటివరకు నిల్వ చేసిన ధాన్యం పరిమాణం, అన్లోడింగ్ కోసం వేచి ఉన్న ట్రాక్టర్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే, ప్రస్తుతం పనిచేస్తున్న హమాలీల సంఖ్యపై ఆరా తీసి, అవసరమైతే మరింత మంది హమాలీలను నియమించి అన్లోడింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. హమాలీలకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని సూచించారు.ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌరసరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, తహసీల్దార్ సరిత, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## వడూర్ లో ఐకేపీ భవనానికి భూమిపూజ



**నేరడిగొండ మే 26(ప్రజాజ్యోతి ):**మండలంలోని వడూర్ గ్రామంలో ఐకేపీ వివో సమాఖ్య భవన నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ స్థలంలో సర్పంచ్ శ్రీకాంత్, ఉప సర్పంచ్ ఎర్రడ్ల మమత కలిసి భూమిపూజ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సద్దాం, ఐకేపీ సీసీ విద్యాసాగర్, స్థానిక నాయకులు చంద్రశేఖర్, వార్డు సభ్యులు ఊసన్న, లక్ష్మణ్, రమణ, షోయేబ్, ప్రశాంత్ లతో పాటు వివో సంఘం సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భవన నిర్మాణం త్వరలోనే పూర్తి చేసి మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు.

## ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేసిన వివోఏలు





**నేరడిగొండ, మే 26(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలకపాత్ర పోషిస్తున్న తమకు న్యాయం చేయాలని కోరుతూ ఐకేపీ–వెలుగు నిర్మూలన సంస్థ విలేజ్ ఆర్గనైజర్ అసిస్టెంట్లు మంగళవారం నేరడిగొండ మండల రెవెన్యూ అధికారి (ఎమ్మార్వో)కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వివోఏ లు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల ఆన్లైన్ పనులు, మహిళలకు బ్యాంకు లింకేజీ అప్పులు ఇప్పించడం, స్త్రీనిధి ద్వారా రుణాలు అందించడం వంటి ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో తాము అహర్నిశలు శ్రమిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంతో పాటు ప్రస్తుత ప్రభుత్వం కూడా తమతో అనేక రకాల పనులు చేయించుకుంటున్నా, తమ శ్రమకు తగ్గ ప్రతిఫలం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న రూ. 5,000ల అరకొర వేతనంతో ఈ రోజు ల్లో పొట్ట గడవడం ఎంతో కష్టంగా మారిందని వారు పేర్కొ న్నారు. తమ సమస్యలను పైస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతూ పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మార్వోకు సమర్పించారు. వివోఏల గౌరవ వేతనాన్ని రూ. 20,000లకు పెంచాలి. ఉద్యోగ భద్రత కల్పిస్తూ.. హెచ్ఆర్ పాలసీని వర్తింపజేయాలి. అర్హులైన వివోఏలకు సీసీ లుగా పదోన్నతి కల్పించాలి. వివోఏలందరికీ రూ. 20 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి.ఆన్లైన్ విధుల నిర్వహణ కోసం ట్యాబ్ సౌకర్యం అందించాలి.58 ఏళ్లకు రిటైర్మెంట్ ప్రకటించి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి.ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ఐకేపీ వివోఏలు భూపతి రాజు, రజిత, ఇందు, ప్రభాకర్, గంగారాం, గంగాధర్ మరియు సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో మొంటేలా వైనాలు

వాసవి మాత అలయంలో అధికమాసపు ప్రత్యేక పూజలు



**ఖానాపూర్ మే 26( ప్రజా జ్యోతి)** ఆర్యవైశ్య సంఘం వాసవి మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా ఖానాపూర్ వాసవి మాత ఆలయంలో అధికమాసం సందర్భంగా వాసవి మాత ఆలయ అర్చకులు అభిషేక్ శర్మ చే సుదర్శన హోమము తులసి అర్చన తో పాటు 33 మంది బ్రాహ్మణ పుణ్యస్త్రీ ముత్తయిదువులకు మొంటేలా వాయినాలు,అధిక మాసపు వాయిణాలను ఇచ్చి మంగళవారం సత్కరించారు ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మహాజన్ జలంధర్ కోశాధికారి సామ లక్ష్మీనారాయణ సెక్రటరీ కూరగాయల విలాస్ వైస్ ప్రెసిడెంట్ ముక్క కిషన్ వాసవి క్లబ్ ఆర్ సి మహాజన్ జితేందర్ వాసవి క్లబ్ అధ్యక్షులు రవీందర్ మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీమతి గోలి పద్మజ కోశాధికారి శ్రీమతి కటకం స్వరూప రాణి కార్యదర్శి శ్రీమతి నీలి శ్రీలత, అక్షంతల భార్గవి విశ్వనాథుల సుజాత, రాచ పద్మ, చిటికేసి రాణి , సామ ప్రతిభ నువ్వు కార్యక్రమానికి విచ్చేసిన మహిళలకు పసుపు కుంకుమలు ఇచ్చి స్వాగతం పలికారు మహిళ సంఘం సభ్యులతో పాటు వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పాల్గొని వాసవి మాత తీర్థప్రసాదాలు స్వీకరించి కృతజ్ఞులయ్యారు.

## ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు



**నేరడిగొండ, మే 26( ప్రజాజ్యోతి ):** మండలంలోని కుమారి గ్రామ రైతు వేదికలో మంగళవారం రైతులకు ఆయిల్ పామ్ సాగుపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. కుమారి గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, పీఏసీఎస్ చైర్మన్ మందుల రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు ఆయిల్ పామ్ కంపెనీ ఏరియా మేనేజర్ నవీన్, ఏరియా ఆఫీసర్ సెట్ పెల్లి శ్రీకర్ ముఖ్య అతిథులుగా హాజరై రైతులకు సాగు విధానాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏరియా ఆఫీసర్ సెట్ పెల్లి శ్రీకర్ మాట్లాడుతూ.. రైతులు సాంప్రదాయ పంటల వైపు కాకుండా లాభదాయకమైన ఆయిల్ పామ్ సాగు వైపు మొగ్గు చూపాలని కోరారు. ఆయిల్ పామ్ పండించడం వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన రైతులకు వివరించారు. ప్రస్తుతం రైతులు పండించే ఇతర పంటల కంటే ఆయిల్ పామ్ సాగు ద్వారా అత్యధిక లాభాలు అర్జించవచ్చని ఆయన స్పష్టం చేశారు. తక్కువ పెట్టుబడి, సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే దీర్ఘకాలం పాటు స్థిరమైన ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ డైరెక్టర్ రామోజీ నారాయణ, బాధ వెంకటరమణ, సార్ల లస్మన్న, మరియు కుమారి గ్రామ పరిసర ప్రాంతాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సర్పంచ్



**బాసర మే 26 (ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలోని రవీంద్రాపూర్ లో వేడుకలు ఘనంగా జరిగాయి అత్యంత భక్తిశ్రద్ధలతో ఎరుకల కులస్తులు అమ్మవార్లకు మొక్కులు తీర్చుకున్నారు ప్రత్యేక పూజలు అనంతరం అన్నదాత నిర్వహించారు మరీఆయీ, పోచమ్మ దీవెనలు అందరిపై ఉండాలి: బాసర సర్పంచ్ వెంకటేష్ గౌడ్...మరీ ఆయి, పోచమ్మ పండగ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన సర్పంచ్ వెంకటేష్ గౌడ్.శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించిన ఎరుకల సంఘం సభ్యులు.. ఆ రోటే సచిన్ గాడిగే సంజు బజరంగ్ ఆ రోటి తన్వీర్ మాజీ వార్డ్ మెంబర్ అశోక్ సీనియర్ రిపోర్టర్ రామేశ్వర్ స్థానికులు... తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ పై వెల్తున్న ఏఈఓ లకు సన్మానం



**సిరికొండ, మే 26, (ప్రజా జ్యోతి)** వ్యవసాయ విస్తీర్ణ అధికారులుగా విశిష్ట సేవలు అందించి బదిలీపై వెళ్తున్న ఏఈఓ లను సిరికొండ మండల రైతులు ఘ నంగా సన్మానించి సాగ నంపారు.సిరికొండ, పోచంపల్లి గ్రామ రైతులకు తమ సేవలు అందించి బదిలీ పై వెళ్తున్న వ్యవసా య విస్తిరణ అధికారులు ప్రవీ ణ్, దీపక్ లకు సిరికొండ మం డల రైతుల ఆధ్వర్యంలో మా ర్కెట్ యార్డ్ లో చిరు సన్మా నం చేసి సత్కరించారు.

## వరి కొయ్యలకు నిప్పు పెట్టి దున్నతుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ దగ్ధం




**లక్ష్మణ చాంద, మే 26 (ప్రజా జ్యోతి)** మండలంలోని పొట్ట పెల్లి( కె )గ్రామ శివారులో మంగళవారం రోజున ట్రాక్టర్ తో పొలం దున్నుతుండగా మంటలు చెలరేగి ట్రాక్టర్ దగ్ధమైంది. బాధిత రైతు బొజ్జ గణేష్ తన సొంత వ్యవసాయ పొలంలో అరువుగా తెచ్చుకున్న ట్రాక్టర్ తో మంగళవారం పొలం దున్నడానికి వెళ్లారు. అతని పొలంలో ఒక పక్కన ఉన్న గడ్డి కుప్పకు అతను నిప్పు అంటించాడు. అది తీవ్రమై పొలం అంతా వ్యాపించింది. మంటలు ఆర్పడానికి ట్రాక్టర్ తో ప్రయత్నిస్తుండగా మంటలు తీవ్రంగా చెలరేగి ట్రాక్టర్ కు అంటుకున్నవి. మంటలనుండి తప్పించుకొని బయటపడే ప్రయత్నంలో డ్రైవర్ కు గాయాలైనవి. ట్రాక్టర్ సంఘటన స్థలంలోనే పూర్తిగా దగ్ధమైంది. ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలను ఆర్పారు.ఈ సంఘటన స్థలాన్ని పోలీసులతో ఎస్సై సుమలత వచ్చి పరిశీలించారు.

## మున్నూరు కాపు నూతన సంఘ సభ్యులను సన్మానించిన మున్నూరు కాపు మిత్ర మండలి సభ్యులు



**అదిలాబాద్ టౌన్ ,మే 26 ( ప్రజా జ్యోతి )**ం అదిలాబాద్ తాలూకా మున్నూరుకాపు సంఘం ఇటీవలే నూతన అధ్యక్షులుగా ఎన్నికైన తోట శివన్న మరియు కార్యదర్శి కలమడుగుల సంతోష్ కోశాధికారి విఠల్ లను మున్నూరు కాపు మిత్రమండలి అదిలాబాద్ తరపున టీఎన్జీవోస్ సంఘ భవనం నందు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన తాలూకా మున్నూరు కాపు అధ్యక్షులు తోట శివన్న మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తుల బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో మాజీ అధ్యక్షుడు సంద అశోక్, టి ఎన్ జి ఓ కార్యదర్శి నవీన్ కుమార్ తెలంగాణ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులు సాయిరీ శశికాంత్, బంగారం వెండి వర్తక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు దేవిదాస్, అడ్వకేట్ శ్రీరామ్, జిమ్మ నాగన్న, కళమడుగుల దేవదాస్, లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## 29 న కార్పొరేట్ జూనియర్ కళాశాలల ప్రవేశ పరీక్ష

ఐటిడిఏ ప్రాజెక్టు అధి కారి మంద మకరంద్

**ఆదిలాబాద్ బ్యూరో, మే 26, (ప్రజా జ్యోతి)** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థులకు కార్పొరేట్ జూనియర్ కళాశా లల్లో ప్రవేశాల కోసం నిర్వహిం చే ప్రవేశ పరీక్షను ఈనెల 29 న ఉదయం 10:30 గంటలకు ఉట్నూర్ కేబీ కాంప్లెక్స్‌లోని బి ఎడ్ కళాశాలలో నిర్వహించ నున్నట్లు సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటిడిఏ) ప్రాజెక్టు అధికారి మంద మకరందు ఒ క ప్రకటనలో తెలిపారు. ము నుపటికి ఈ పరీక్షను ఈనెల 28న నిర్వహించాల్సి ఉండగా, బక్రీద్ పండుగ సెలవు దృ ష్ట్యా ఒకరోజు వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి కనీసం గంట ముందుగానే హాల్ టికెట్, ప్యాడ్, పెన్నులతో హాజరు కావాలని సూచించారు. ప్రవే శాలకు సంబంధించిన దరఖా స్తుల స్వీకరణ గడువును ఈ నెల 27వ తేదీ వరకు పొడిగిం చినట్లు తెలిపారు. ఆసక్తి గల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు, గిరిజన గురుకులాల్లో చదివిన పదవ తరగతి విద్యార్థులు తమ దరఖాస్తులను ఉట్నూర్ డి ప్యూటీ విద్యాధికారి కార్యాల యంలో సమర్పించాలని కోరారు.

## ఆదిలాబాద్ జిల్లాలో బక్రీద్ సందర్భంగా ఏర్పాటు చేసిన చెక్పోస్టుల తనిఖీ



**ఆదిలాబాద్ బ్యూరో,26, (ప్రజా జ్యోతి)** బక్రీద్ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఏడు చె క్పోస్టులు ఏర్పాటు చేయగా అందు లో ఐదు అంతర్రాష్ట్ర చెక్ పోస్టులు ఉన్నాయి. ఈ చెక్ పోస్టులలో ఒకటైన నేరడి గొండ మండలం రోల్ మామడ చెక్పోస్ట్‌ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తనిఖీ చేశారు. అ నుమతులు లేకుండా సరైన పత్రాలు లేకుండా ఎలాంటి పశువులను అనుమతించ వద్దని ముఖ్యంగా ఆవుల తరలింపు జరగకుండా పర్యవేక్షించాలని తెలిపారు. 24 గంటలు అప్రమత్తతతో వ్యవహరించాలని, ప్రతి ఒక్క వాహ నాన్ని తనిఖీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐఇమ్రాన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదంలో ఎకరం నర మొక్కజొన్న పంట నష్టం

**చేతి కచ్చిన 70 వేల పంట అగ్గి పాలు**



**ఖానాపూర్ మే 26 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామంలో మంగళ వారం విద్యుత్ ప్రమాదంలో పడాల మల్లేష్ అనే రైతుకు సంబంధించిన ఎకరం నర పంట నాలుగు ట్రాక్టర్ల మొక్కజొన్న అగ్నికి ఆహుతి అయింది పంట చేసుకు దగ్గరలో ఉన్న ట్రాన్ఫా రం పై మంటలు చెలరేగి ఈదు రు గాలులకు ఎకరం నర భూమిలో పండించిన మొక్కజొన్న పంట ఒకచోట అమర్చిన దానిపై పడి కాలి బూడిదయింది ఈ మేరకు పంట నష్టాన్ని ఖానాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీ ద్ సందర్శించారు సుమారు 70 వేల వరకు నష్టం కలిగిం దని ప్రభుత్వం తరఫున రైతుకు నష్టపరిహారం అందజేయాలని మాజిద్ కోరారు. చేతికొచ్చిన పంట బుగ్గి పాలు కావడంతో రైతు ఆవేదన చెందారు

## ఉట్నూర్ కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సంద ర్శించిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందు



**ఆదిలాబాద్ బ్యూరో, మే 26, (ప్రజా జ్యోతి)** ఉట్నూర్ మండల కేంద్రంలో ని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని, అలాగే గుడిహత్నూర్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సమగ్ర గిరిజన అ భివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ప్రాజెక్టు అధికారి మంద మకరందు మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రుల్లో రో గులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, అం దుబాటులో ఉన్న సౌకర్యాల పై ఆయన సమగ్రంగా పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆ సుపత్రిలో ఓపీ నమోదు వివ రాలు, మందుల నిల్వలు, వైద్య సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న చికిత్స విధా నం తదితర అంశాలను పరిశీ లించి సంబంధిత అధికారుల తో మాట్లాడారు. ఆసుపత్రుల్లో నెలకొన్న సమస్యలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకు ని, ప్రజలకు ఎల్లప్పుడూ మె రుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని సూచించా రు. ప్రత్యేకంగా గర్భిణీ స్త్రీలకు అందుతున్న వైద్య సేవలపై ప్రాజెక్టు అధికారి ఆరా తీశారు. సాధారణ కాన్పులు జరిగే లా అవసరమైన చర్యలు తీసుకోవాలని వైద్యాధికారుల ను ఆదేశించారు. ఆసుపత్రు ల్లో పరిశుభ్రతతో పాటు రోగు లకు సౌకర్యవంతమైన వాతా వరణం కల్పించాలని సూచించారు. ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో వడదెబ్బ బారిన పడే రోగుల చి కిత్స కోసం ఓఆర్ఎస్ పొట్లాలు, అవసరమైన ఫ్లూయిడ్స్ మరియు ఇతర అత్యవసర మందులు సమృద్ధిగా అందు బాటులో ఉంచాలని వైద్య సిబ్బందికి తెలిపారు. వానాకా లం సమీపిస్తున్నందున సీజ న ల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న నేపథ్యంలో ముందస్తు అప్రమత్త చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల్లో వ్యాధుల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, 24 గంటలు వైద్యులు అందు బాటులో ఉండే విధంగా చర్యలు తీసు కోవాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నా రు. ఈ కార్యక్రమంలో వైద్యాధి కారులు, ఆసుపత్రి సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# యువత ప్రాచీన సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడు కోవాలి





జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్ బ్యూరో, మే 26, (ప్రజా జ్యోతి)** యువత పాశ్చాత్య సంస్కృతి వైపు మొగ్గు చూపుతున్న ప్ర స్తుత తరుణంలోమన ప్రాచీన సాంప్రదాయ సంగీత, నృత్య కళలను కాపాడు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక జిల్లా పరిషత్ సమావే శ మందిరంలో 'శ్రీ వెంకటేశ్వర సంగీత నాట్య కళా నిలయం' ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ సంగీతం, నృత్యం వంటి లలిత కళలు కేవలం వినోదానికి మాత్రమే పరిమితం కాదని, అవి మానసిక ప్రశాంతతను ఇవ్వడంతో పాటు విద్యార్థులలో క్రమశిక్షణ, ఏకాగ్రత, సృజనాత్మకతను పెంపొందిస్తాయని తెలిపారు. చదువుతో పాటు ఇలాంటి సృజనాత్మక రంగాల్లో రాణిం చడం ఎంతో ఉత్తమమని పే ర్కొన్నారు. జిల్లాలోని ఎంతో మంది నూతన ప్రతిభావంతు లను గుర్తించి, వారికి శాస్త్రీ య సంగీతం, నృత్యాలలో నా ణ్యమైన శిక్షణ ఇస్తూ అద్భుత మైన వేదికలను కల్పిస్తున్న శ్రీ వెంకటేశ్వర సంగీత నాట్య క ళా నిలయం నిర్వాహకుల కృ షిని ప్రత్యేకంగా అభినందిం చారు. తెలంగాణ సంస్కృతి కి, కళలకు ప్రభుత్వం ఎల్లప్పు డూ ప్రాధాన్యత ఇస్తుందని, జిల్లాలోని స్థానిక కళాకారులను ప్రోత్సహించడానికి, ప్రాచీన కళలను ఆదరించడానికి జిల్లా యంత్రాంగం తరఫున అన్ని విధాలా పూర్తి సహ కారం అందిస్తామని హామీ ఇచ్చారు. పిల్లల్లో దాగి ఉన్న అంతర్గత ప్రతిభను గుర్తించి, వారిని సాంస్కృతిక రంగాల వైపు నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనే ఉందన్నారు. అనంతరం విద్యార్థులు ప్రద ర్శించిన అద్భుతమైన సాం స్కృతిక ప్రదర్శనలను తిల కించి, ఉత్తమ ప్రతిభ కనబరి చిన కళాకారులకు ఆయన మెమొంటోలు, ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బండారి అనూష, కళానిలయం నిర్వాహకులు, స్థానిక కళాకారులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొ న్నారు.

# పీఎం జన్మన్, డీఏ జే జీ యూ ఏ పథకాలపై కలెక్టర్ రాజర్షిషా విస్తృత సమీక్ష





**ఆదిలాబాద్ బ్యూరో, మే 26, (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ సంక్షేమాభి వృద్ధి పథ కాలను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలె క్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లాలో పీఎం జన్మాన్, ధ ర్తీ ఆబా జాతీయ గిరిజన ఉ త్కర్ష్ అభియాన్ పథకాలపు రోగతిపై ఆయన విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా మే 18 నుండి మే 25 వరకు జిల్లావ్యాప్తంగా క్షేత్రస్థాయిలో చేపట్టిన ఐఈసీ ప్రచార కార్య క్రమాలు, వాటి ద్వారా చేకూరి న ఫలితాలను శాఖల వారీగా కలెక్టర్ సమీక్షిస్తూ, గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఈ పథకాల అమలులో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, క్షేత్రస్థాయిలో పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల అభివృద్ధి, సంక్షేమ పనులను నిర్దేశిత గడువులోగా యుద్ధ ప్రా తిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా అంతరించిపోతున్న ఆదిమ గిరిజ న తెగల (పివిటిజి) ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుప రచడం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని స్పష్టం చేశారు. వారి ఆర్థిక స్వావలంబన కోసం తగిన ఉ పాధి మార్గాలను అన్వేషించాలని, ప్రభుత్వ రక్షణ, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికీ చేరేలా చూడాలన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ ప్రయోజనాలు నేరుగా అందేలా చూడాలని, గిరిజన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అన్ని శాఖల అధికారులు సమ న్వయంతో ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పీఓ మంద మకరంద్, జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్, అదనపు కలెక్టర్లు రా జేశ్వర్, ఆర్ఎస్ చిత్రు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లాలో 'పీఎం- అజయ్' పథకం కింద 6 గ్రామాలు ఎంపిక

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**ఆదిలాబాద్ బ్యూరో, మే 26,** (ప్రజా జ్యోతి)పిఎం అజయ్ పథకం కింద జిల్లాలోని ఆరు గ్రామాలు ఎం పికయ్యాయని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. మంగళ వారం కలెక్టర్ క్యాంప్ కార్యాల యంలో కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో షెడ్యూల్డ్ కులాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రవే శపెట్టిన "ప్రధాన మంత్రి అను సూచిత్ జాతి అభ్యుదయ యోజన" (పిఎం -అజయ్) పథకం అమలుపై సంబంధి త అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, పీఎం అజయ్ పథకం ముఖ్యంగా 40% కంటే ఎక్కు వ ఎస్సీ జనాభా ఉన్న గ్రామా లలో పేదరిక నిర్మూలన, అద నపు ఉపాధి అవకాశాల కల్ప న, మౌలిక వసతుల మెరుగు దల, నాణ్యమైన విద్యాసంస్థల్లో వసతులు కల్పించి ఎ స్సీ విద్యార్థుల అక్షరాస్యతను పెంచడమని తెలిపారు.అం దులో భాగంగా ఆదిలాబాద్ జిల్లాలో 6 గ్రామ పంచాయతీలు ఎంపికయ్యాయని, వాటి లో తాంసి మండలానికి చెం దిన సావర్గావ్, గుడిహత్నూర్ మండలానికి చెందిన కమలా పూర్, ఇంద్రవెల్లి మండలానికి చెందిన హీరాపూర్, గాదిగూడ మండలానికి చెందిన కొత్తప ల్లి-జి, తలమడుగు మండలా నికి చెందిన లచం పూర్, కొ త్తూర్ గ్రామాలు ఉన్నాయన్నా రు.ఎంపికైన ప్రతి గ్రామ పం చాయతీ అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం నుండి రూ. 20 లక్షల నిధులు మంజూర య్యాయని తెలిపారు. ఆయా గ్రామాల్లో మౌలిక వసతుల



కల్పన, కుటుంబాల అవసరాల సర్వే ఆధారంగా గ్రామ అభి వృద్ధి ప్రణాళికలను సిద్ధం చే సి, ఆవివరాలను పీఎం-అజ య్ పోర్టల్లో అప్లోడ్ చేసిన అనంతరం పనులు ప్రారంభ మై, నిధుల చెల్లింపులు జరుగుతాయని వివరించారు. సంబంధిత గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, జిల్లా స్థాయి అధికారులతో కలిసి ఈ పిఎం అజయ్ పథకాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆదే శించారు.ఈ సమీక్షా సమావే శంలో డీపీఓ రమేష్, డివిల్పి ఓ ఫణిందర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నరేందర్, జిల్లా పరిషత్ సీఈఓ రవి, ఆర్ అండ్ బీ ఈఈ నర్సయ్య, విద్యుత్ ఇతర శాఖల అధికారులు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్, ఎల్డీఎం ఉత్పల్ కుమార్, మండలాల ఎంపీడీఓలు, ఆయా గ్రామాల సర్పంచ్లు, తదితరులు పాల్గొన్నారు.

# అరెస్ట్కు సిద్ధం... బెయిల్ అడగను

**హైదరాబాద్ :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్పై తాను చేసిన వ్యాఖ్యల వివాదంపై నమోదైన కేసుల విషయంలో రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను అరెస్ట్ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నా యని, తాను అరెస్ట్కు సిద్ధంగా ఉన్నానని, ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నించబోనని స్పష్టం చేశారు. "నాపై కేసు నమోదు చేశారు. ఆ మరుసటి రోజే నన్ను అరెస్ట్ చేస్తారని నాకు సమాచారం అందింది. నేను ఎక్కడికీ వెళ్లను, ఇంట్లోనే ఉంటాను, అరెస్ట్ చేసుకోండి. ఇప్పటివరకు నేను ముందస్తు బెయిల్ పిటిషన్ వేయలేదు, వేయను కూడా. కేసు కొట్టేయాలని క్వాష్ పిటిషన్ కూడా ఇంకా వేయలేదు. నేను అరెస్ట్కు సిద్ధం. చేసుకోండి" అని ఆయన సవాల్ విసిరారు.తన జీవితంలో అనేక అనుభవాలు ఉన్నాయని, జైలు జీవితం అనే అనుభవం మాత్రమే మిగిలి ఉందని ప్రొఫెసర్ నాగేశ్వర్ వ్యాఖ్యానించారు. "నాకు విద్యార్థి ఉద్యమాలు, ప్రజా పోరాటాలు, చట్టసభలు, మీడియాలో పనిచేసిన అనుభవాలు ఉన్నాయి. జైలు జీవితం అనుభవం లేదు. ఒకవేళ అది కూడా వస్తే, నా ఆత్మకథ రాసుకోవడానికి అదొక పరిపూర్ణమైన అధ్యాయం అవుతుంది" అని ఆయన పేర్కొన్నారు.కొన్ని రోజుల క్రితం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్పై ప్రొఫెసర్ నాగేశ్వర్ చేసిన కొన్ని వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. దీంతో జనసేన కార్యకర్తలు, నాయకులు ఆయనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫలితంగా ఆయనపై కేసులు నమోదయ్యాయి. అయితే, ఆ తర్వాత ప్రొఫెసర్ నాగేశ్వర్ తన వ్యాఖ్యలను బేషరతుగా ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించారు. దీనిపై స్పందించిన జనసేన పార్టీ కూడా, ఆయన వ్యాఖ్యల ఉపసంహరణను ఆమోదిస్తూ ఈ వివాదానికి ముగింపు పలుకుతున్నట్లు అధికారికంగా తెలిపింది. అయినప్పటికీ, అరెస్ట్ ప్రయత్నాలు జరుగుతున్నాయన్న వార్తల నేపథ్యంలో ప్రొఫెసర్ నాగేశ్వర్ తాజా వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఆయనంటే నాకు గౌరవంఇటీవల రాజకీయ విశ్లేషకుడు ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలపై పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుకుంటున్నప్పుడు వైసీపీ నాయకుడిని



(జగన్ ను) అరెస్ట్ చేయాలని కోరినట్లు, దానికి అమిత్ షా తనపై క్లాస్ తీసుకున్నట్లు ఆ విశ్లేషకుడు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. "ఆ రాజకీయ విశ్లేషకుడు అంటే నాకు గౌరవం ఉంది. కానీ విశ్లేషణ వేరు, వదంతులు వేరు. విశ్లేషకులు వాస్తవాల ఆధారంగా మాట్లాడాలి తప్ప, ఎవరో చెప్పారని విని మాట్లాడకూడదు. సర్దార్ పటేల్ తర్వాత అంతటి దృఢమైన హోంమంత్రి అమిత్ షా. కశ్మీర్లో ఆర్టికల్ 370 రద్దు వంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న వ్యక్తి ఆయన. అలాంటి వ్యక్తి గురించి తేలికగా మాట్లాడటం సరికాదు. ఒకవేళ నేరం జరిగితే చట్టం తనపని తాను చేసుకుపోతుంది. కోర్టులు, వ్యవస్థలు ఉన్నాయి. వాళ్లను జైల్లో పెట్టండి, వీళ్లను బయటకు తీయండి అని చెప్పడానికి నేనెవడిని? అలాంటి మాటలు మాట్లాడటం వ్యవస్థను అవమానించడమే. అయినా అదేం లాజిక్కో నాకు అర్థం కావడం లేదు. జగన్ ను జైల్లో పెడితే నేను సీఎం అవుతానా?" అని పవన్ మండిపడ్డారు.పార్టీలో నెలకొన్న అనైక్యత, అంతర్గత విభేదాలపై పవన్ కల్యాణ్ తీవ్ర ఆవేదన, అసహనం వ్యక్తం చేశారు. బయటి శత్రువు దాడి చేయాలంటే లోపలున్న వాడే తలుపు తీయాలని, జనసేనలో కూడా అదే జరుగుతోందని వాపోయారు. "తమిళనాడులో ఒక హీరోని అభిమానిస్తే, అతని కోసం అభిమానులంతా ఏకతాటిపై నిలబడి సీఎంను చేశారు. కానీ ఇక్కడ నా అభిమానులు కూడా పాలిటిక్స్ అనగానే కులాలుగా, పార్టీలుగా విడిపోతున్నారు. పార్టీలోని కొందరు నాయకులే టీవీ ఛానెళ్లకు లీకులు ఇస్తున్నారు. ఒక అడుగు ముందుకు వేద్దామంటే మనవాళ్లే రెండు అడుగులు వెనక్కి లాగుతున్నారు. ఈ పరిస్థితి మారాలి" అని ఆయన అన్నారు.గడిచిన 12 ఏళ్లుగా ఎన్నో అవమానాలు, విమర్శలు భరించానని, పార్టీ శ్రేణుల కోసం ఎంతో సహనంగా ఉన్నానని, కానీ ఇకపై ఆ సహనం ఉండదని పవన్ తేల్చిచెప్పారు. "నా మౌనాన్ని బలహీనతగా తీసుకోవద్దు. భరించాను, సహించాను, అవసరమైతే తాట తీస్తానని గతంలోనే చెప్పాను. అది సినిమా డైలాగ్ కాదు, నాలోని సగటు మనిషి ఆవేదన. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే, దాడి చేస్తే నవ్వుతూ భరించడానికి నేను సిద్ధంగా లేను. ప్రతి చర్యకు ప్రతిచర్య ఉంటుంది. ఇకపై పరిణామాలు తీవ్రంగా ఉంటాయి" అని గట్టిగా హెచ్చరించారు.

## బక్రీద్ పండుగ సందర్భంగా ఈద్గా పనులను పరిశీలించిన మున్సిపల్ శాఖ



**ఖానాపూర్ మే 26** (ప్రజా జ్యోతి ) ముస్లిం మైనార్టీల పవిత్ర పండగ బక్రీద్ సందర్భంగా ఖానాపూర్ పట్టణంలోని నమాజ్ స్థలం ఈదుగాలో పరిశుద్ధ పనులు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో చైర్మన్ అంకం మౌనిక వైస్ చైర్మన్ సోయబ్ హుస్సేన్ కమిషనర్ సుందర్ సింగ్ లు మంగళవారం పరిశీలించారు ప్రతి ఏటా జరిగే మైనార్టీల బక్రీద్ కు సామూహిక ప్రార్థన సందర్భంగా దర్గ స్థలాన్ని శుభ్రపరచినట్లు కమిషనర్ తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ సిబ్బంది మానల శంకర్ తదితరులు పాల్గొన్నారు

## వర్షాల నేపథ్యంలో జొన్నల కొనుగోళ్లు వేగవంతం

**రైతులు ఆందోళన చెందవద్దు**

**ప్రతి గింజను కొనుగోలు చేస్తాం**

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి**




**ఆదిలాబాద్ బ్యూరో, మే 26,** (ప్రజా జ్యోతి) వర్షాలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు పండించి న జొన్నల కొనుగోళ్లు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసు కుంటున్నామని ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జి ల్లా యంత్రాంగంతో సమన్వ యం చేసుకుంటూ కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తు న్నామని పేర్కొన్నారు. ముందుగా రైతులు తమ సమీప కొ నుగోలు కేంద్రాల్లో టోకెన్ తీసు కోవాలని, అనంతరం గన్ని బ్యా గులు తీసుకుని ధాన్యా న్ని 51 కిలోలకు నింపుకోవాలని సూచించారు. తర్వాత ఆది లాబాద్ మార్కెట్ యార్డ్ పక్కన ఉన్న వెయ్ బ్రిడ్జ్ వద్ద వాహనాన్ని తూకం చేయించుకుని తక్ చిట్ తీసుకోవాలని తెలిపారు. ఈ ప్రక్రియలో డ్రైవర్ పేరు, లైసెన్స్ వివరాలు, వా హన నంబర్ సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు.అక్కడి నుండి డాల్డా కంపెనీ గోడౌన్కు వెళ్లి ధాన్యాన్ని అన్లోడ్ చే యాలని, అనంతరం ఖాళీ వా హనాన్ని తిరిగి వెయ్ బ్రిడ్జ్ వ ద్ద బరువు చేయించుకోవాలని సూచించారు. చివరగా మార్కెట్ యార్డ్లో తక్ పట్టి తీసు కోవాలని తెలిపారు. రైతులకు ధాన్యం అమ్మకంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అ డిగిన వెంటనే అన్ని అవకాశా లు కల్పిస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా జిల్లా యంత్రాంగాని కి రైతుల తరఫున కృతజ్ఞత లు తెలిపారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయడా నికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని అన్నారు. ఏవైనా సమస్యలు ఎదురై తే తనను నేరుగా సంప్రదించ వచ్చని బోరంచు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన పెంచాలి



**రాజన్న సిరిసిల్ల :** మాదక ద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు, వాటి వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అధికారులకు సూచించారు.జిల్లాలో డ్రగ్స్, మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా నియంత్రణకు చేపడుతున్న చర్యలపై అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నమోదైన ఎన్డీపీఎస్ కేసులు, మాదక ద్రవ్యాల సాగు నివారణ చర్యలు, విద్యార్థులు, యువత డ్రగ్స్ వినియోగించకుండా నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలపై నిరంతర నిఘా కొనసాగించాలని, గ్రామస్థాయి నుంచి పట్టణాల వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డ్రగ్స్‌కు అలవాటు పడిన వ్యక్తులను గుర్తించి వారికి వైద్య సేవలు, కౌన్సెలింగ్ అందించేలా చర్యలు చేపట్టాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రం ద్వారా బాధితులకు చికిత్స, మానసిక పరమైన మార్గదర్శకత్వం అందిస్తున్నామని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ జిల్లాలో గంజాయి రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తూ, విద్యాసంస్థలు, పబ్లిక్ ప్రదేశాల్లో డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలపై పోలీస్, ఎక్సైజ్, విద్యాశాఖల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శరత్, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

# నిబంధనలకు విరుద్ధంగా వడ్డీ వ్యాపారం,ఫైనాన్స్ నిర్వహిస్తున్న వారిపై పోలీసుల ఉక్కుపాదం

అక్రమ ఫైనాన్స్,వడ్డీ దందాలపై జిల్లా వ్యాప్తంగా పోలీసుల ఏకకాలంలో ఆకస్మిక దాడులు

అధిక వడ్డీలతో ప్రజలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు....

అనుమతులు లేకుండా ఫైనాన్స్,వడ్డీ వ్యాపారం చేస్తే కేసులు నమోదు...

**06 కేసులు నమోదు, రూ.1,39,65,000/- విలువ గల వివిధ దాక్యుమెంట్లు 1,77,000 ,విలువ గల బంగారు,వెండి ఆభరణాలు స్వాధీనం**

జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే



**రాజన్న సిరిసిల్ల :** జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేకుండా అక్రమ వడ్డీ వ్యాపారం, ఫైనాన్స్ నిర్వహిస్తున్న వారిపై మంగళవారం రోజున ఉదయం పోలీసులు 15 ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిం చారు. ఈ తనిఖీల్లో అక్రమ వడ్డీ వ్యాపారం,ఫైనాన్స్ నిర్వహి స్తున్న వారిపై 06 కేసులు నమోదు చేసి రూ.1,39, 65,000/- విలువ గల వివిధ డాక్యుమెంట్లు, 1,77,000 విలువ గల బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఒక ప్రకటనలో తెలిపారుజిల్లాలో అనుమతులు లేకుండా ఫైనాన్స్ నిర్వహించడం, అధిక వడ్డీలతో సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకొని వడ్డీలకు డబ్బులు ఇచ్చి వారి నుండి అధిక వడ్డీ వసూలు చేసే వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలు తమకున్న ఉన్న అత్యవసర పరిస్థితి, తాత్కాలిక అవసరాల కోసం అధిక మొతంలో అవసరాలకు మించి అధిక వడ్డీలకు అప్పు చేసి ఆతరువాత అప్పులు,అధిక వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్యలకు పాల్పడి కుటుంబాలను ఇబ్బందులకు గురిచేయవద్దని ఎస్పీ గారు కోరారు.ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన పద్దతులలో ఫైనాన్స్ నిర్వహించే వారిని మాత్రమే నమ్మాలని ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకపోయిన అక్రమ ఫైనాన్సు వ్యాపారం నడిపేవారి వివరాలు జిల్లా పోలీస్ కార్యాలయంలో తనకు సమాచారం ఇవ్వొచ్చు అని,అలాగే స్థానిక పోలీసు వారికి పిర్యాదు చేయాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు సమగ్ర విచారణ చేసి బాధితులకు న్యాయం చేయడం లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు.అధిక వడ్డీ రేట్లతో సామాన్యుల పై దౌర్జన్యం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఈసందర్భంగా జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## బాసరలో తాగునీటి సమస్య పరిష్కారం

బోర్ వేయించిన సర్పంచ్ వెంకటేష్ గౌడ్

అందరికీ అందుబాటులో.. నేడు ప్రజా సమస్యలపై ప్రజలతో సర్పంచ్



**బాసర మే 26 (ప్రజా జ్యోతి)**బాసర మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోనీ 6,7,8 వార్డులలోనీ కాలనీవాసులు త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని వార్డు మెంబర్లు సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు.గ్రామ సర్పంచ్ తీగల వెంకటేష్ గౌడ్,వార్డ్ మెంబర్ల తో కలిసి తాగునీటి బోరు మోటారు వేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.వేసవికాలం దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ నిధులతో బోరువేయించామన్నారు.త్రాగునీటిని వృధా చేయ కుండా కాలనీవాసులు పొదుపుగా వాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అశోక్ ,ఎజాస్, పుట్టి పెద్ద గంగాధర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కోకాపేట కొత్త చెరువులో ఆక్రమణల తొలగింపు

22 ఎకరాల మేర కబ్జాలను తొలగించిన హైడ్రా

ఖైతలాపూర్లోని రహదారి ఆక్రమణల తొలగింపు

**హైదరాబాద్ :** హైడ్రా భారీ ఆపరేషన్ నిర్వహించింది. చెరువుల ఆక్రమణలపై కన్నెర్రజేసిన హైడ్రా, రహదారిని ఆక్రమించి నిర్మించిన షెడ్డులను తొలగించింది. రంగారెడ్డి జిల్లా, గండిపేట మండలం, కోకాపేట విలేజ్లోని కొత్త చెరువు ఆక్రమణలను హైడ్రా తొలగించింది. ఎఫ్టీఎల్ పరిధిలో దాదాపు 1.20 ఎకరాల వరకూ ఆక్రమించి గోల్డ్ ఫిష్ విల్లాస్ కోసం ప్లే ఏరియాలు, పార్కుల నిర్మాణం చేపట్టినట్లు గుర్తించారు. × చెరువులో మరో 20 ఎకరాల మేర పలు నిర్మాణ సంస్థల ఆక్రమణలు జరిగాయి. ఫెన్సింగ్ ఏర్పాటు చేసి చెరువును పలు నిర్మాణ సంస్థల ప్రతినిధులు కబ్జా చేసారు. × హైడ్రాకు స్థానికుల నుంచి పెద్దయెత్తున ఫిర్యాదులు. చెరువును కాపాడాలంటూ వినతులు అందాయి. ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖలతో కలిసి హైడ్రా పరిశీలిం చింది. కోకాపేట కొత్త చెరువు ఎఫ్టీఎల్ పరిధి మొత్తం 72 ఎకరాలు కాగా.. ఇందులో 22 ఎకరాల వరకూ ఆక్రమణలు జరిగినట్టు గుర్తించింది. ఆక్రమణలను నిర్ధారించుకున్నాక మంగళవారం రంగంలోకి దిగిన హైడ్రా, చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో ఆక్రమణలను తొలగించింది. ఫెన్సింగ్లతో పాటు.. రేకులతో ఏర్పాటు చేసిన ప్రహరీలను తొలగించింది.

## ముందు వడ్లు కొనమని మంత్రికి చెప్పినందుకు ఆర్టీసీ డ్రైవర్ పై వేటు

**జగిత్యాల :** వడ్లు కొనమని మంత్రికి చెప్పినందుకు ఒక ఆర్టీసీ డ్రైవర్ పై వేటు పడింది. పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరల గురించి జగిత్యాలలో మంత్రి అడ్లురి లక్ష్మణ్, జగిత్యాల కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ధర్నాకు దిగారు. నిరసన తెలుపుతుంటే ముందు వడ్లు కొనండని చెప్పినందుకు జగిత్యాల డిపోకు చెందిన బస్ డ్రైవర్ పై వేటు వేసి డ్యూటీకి రావద్దని రిమూవల్ లెటర్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఇచ్చారు. అయితే తాను ఏ రాజకీయ పార్టీని లేదా నాయకుడిని విమర్శించలేదని, రైతుల గురించి మాత్రమే మాట్లాడానని డ్రైవర్ అశోక్ అంటున్నాడు. ఆర్ఎం నుంచి రిమూవల్ లెటర్ వచ్చిందని, డ్యూటీకి రావద్దని సూచించినట్లు వెల్లడించాడు.